APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ | శనివారం | 04 జులై 2026 | సంపుటి : 17 | సంచిక : 293 | పేజీలు : 12 | వెల : 5/-



## అమాంతంగా పెరిగిన బంగారం ధరలు

2 లో..

## రిపోర్టర్లు కావలెను

తెలంగాణ, ఏపీ వ్యాప్తంగా 'నీలగిరి వార్త' దినపత్రి కలో పనిచేయడానికి రిపోర్టర్లు కావలెను. వివరాలకు 96765 49223 నంబర్‌లో సంప్రదించగలరు.

-ఎడిటర్



## గుజరాత్‌లో ఉగ్రవాద నెట్‌వర్క్!

- వెలుగులోకి జైష్-ఎ-మహ్మద్ కుట్ర
- మధ్యప్రదేశ్‌లో 8 మంది అరెస్ట్

గుజరాత్‌లో ఉగ్రవాద నెట్‌వర్క్ ఏర్పాటు కోసం ఉగ్రవాద సంస్థ జైష్-ఎ-మహ్మద్ చేసిన కుట్ర వెలుగులోకి వచ్చింది.

2 లో..



## నేడు అమెరికా స్వాతంత్ర్యదినం

- జులై4న 13 రాష్ట్రాల సమాహారంగా అమెరికా ఏర్పాటు

అగ్రరాజ్యం అమెరికా జులై4న స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకుంటోంది. అమెరికాకు 1776లో స్వాతంత్ర్యం లభించింది. అంతకు ముందు ఒకే దేశంగా ఉండేది కాదు!

2 లో..

## బిఆర్ఎస్ హయాం అప్పులపై తప్పుడు ప్రచారం

- తొమ్మిదిన్నరేళ్లలో తీసుకున్న రుణాలు రూ.4.17 లక్షల కోట్లే
- మంత్రి జూపల్లి కృష్ణారావుకు మాజీ మంత్రి హరీష్ రావు లేఖ



**హైదరాబాద్, నీలగిరివార్త :**

బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులపై కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు... ఈ మేరకు మంత్రి జూపల్లి కృష్ణారావుకు బహిరంగ లేఖ రాశారు. ఈ సందర్భంగా అసెంబ్లీలో చేసిన ప్రసంగాల వీడియోలు, ఆర్బీఐ గణాంకాలు సహా పలు ఆధారాలను మంత్రి జూపల్లి వాట్సాప్‌కు పంపినట్లు వెల్లడించారు. హరీశ్‌రావు లేఖలో పేర్కొన్న వివరాలప్రకారం.. బీఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదిన్నరేళ్ల పాలనలో తీసుకున్న రుణాలు, ప్రభుత్వ హామీతో తీసుకున్న రుణాలు కలిపి మొత్తం రూ. 4.17లక్షల కోట్లేనని అసెంబ్లీలో వివరించినట్లు తెలిపారు. ఆ లెక్కలపై ఎక్కడైనా, ఎప్పుడైనా చర్చకు సిద్ధమని అప్పుడే ప్రకటించానని గుర్తు చేశారు. అలాగే, కాంగ్రెస్ ప్రభుత్వం 2023 డిసెంబర్ నుంచి 2026 జూన్ వరకు రూ. 1,77,058 కోట్ల అప్పు చేసినట్లు మంత్రి జూపల్లి తన లేఖలో పేర్కొన్నారని తెలిపారు. అయితే, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గణాంకాల ప్రకారం

మిగతా 2వ పేజీలో..



## నెలరోజుల పసికందు కిడ్నాప్ ఛేదన

- 72 గంటల్లోనే కిడ్నాపర్ల అరెస్ట్.. పాప సేఫ్
- వివరాలు వెల్లడించిన సీపీ రమేశ్ రెడ్డి

గత నెల 30వ తేదీ అర్ధరాత్రి 2 గంటల ప్రాంతంలో లింగంపల్లి రైల్వేస్టేషన్ సమీపంలో నిద్రిస్తున్న మహిళ వద్ద నుంచి నెల రోజుల వయస్సు గల ఆడశిశువును కిడ్నాప్ చేసిన నిందితులను పోలీసులు పట్టుకున్నారు.

2 లో..

## బిఆర్ఎస్ అప్పులు అక్షరాలా రూ. 8,21,651 కోట్లు

- అనేక సంస్థలకు వేలకోట్ల బకాయిలు పెట్టిన ఘనులు
- చేసిన తప్పులను కప్పిపుచ్చుకునేందుకు డ్రామాలు
- నాటి అప్పులు, తప్పులపై కెసిఆర్ స్పందించాలి
- హరీష్ రావు అబద్ధాలను కట్టిపెడితే మంచిది
- డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క స్ట్రాంగ్ వార్నింగ్



**హైదరాబాద్, నీలగిరివార్త :**

గత కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో చేసిన భారీ అప్పులు, వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి ప్రస్తుతం లేనిపోని అబద్ధాలను ప్రచారం చేస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తీవ్రస్థాయిలో మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో చేసిన తప్పులను తక్కువ చేసి చూపించేందుకు మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు ప్రయత్నిస్తున్నారని భట్టి అన్నారు. మంత్రిగా పనిచేసిన విషయాన్ని మరిచిపోయి హరీశ్ మాట్లాడుతున్నారని విమర్శించారు. సచివాలయంలో మంత్రులు పొన్నం ప్రభాకర్,అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌తో కలిసి భట్టి మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై స్పష్టమైన లెక్కలను బయటపెట్టిన ఆయన.. గత పాలకులు రాష్ట్రంపై సుమారు రూ. 8,21,651 కోట్ల అప్పులు, బకాయిల భారాన్ని మిగిల్చారని, వాటిని ప్రస్తుత ప్రభుత్వం ఎంతో శ్రమతో క్రమబద్ధీకరిస్తోందని వెల్లడించారు. అలాగే రెసిడెన్షియల్ పాఠశాలల్లోని పిల్లలకు నాణ్యమైన భోజనం, బట్టలు, కనీస సౌకర్యాలను కల్పించడంలో గత ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, తమ ప్రభుత్వం వచ్చాకే విద్యా సంస్థల్లోని వసతులను మెరుగుపరిచి సంక్షేమానికి పెద్దపీట వేసిందని స్పష్టం చేశారు. సింగరేణి సంస్థపై ప్రతిపక్షాలు చేస్తున్న తప్పుడు ప్రచారాలను డిప్యూటీ సీఎం తీవ్రంగా ఖండించారు. బొగ్గు గనుల కేటాయింపులు, ఉత్పత్తికి సంబంధించి గత ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరించి సంస్థను నష్టాల్లోకి నెట్టిందని, ప్రస్తుత ప్రభుత్వం సింగరేణిని కాపాడుకోవడానికి అన్ని రకాలుగా ప్రయత్నిస్తోందని

మిగతా 2వ పేజీలో..




## చెప్పినవి అబద్ధాలైతే రాజీనామా చేస్తా..

- బీఆర్ఎస్‌కు సవాల్ విసిరిన మంత్రి జూపల్లి
- సవాల్‌పై కట్టుబడి ఉన్నందునే వచ్చానని వెల్లడి
- అబద్ధాల లేఖలతో ప్రచారం చేస్తున్న హరీష్ రావు
- బిఆర్ఎస్ నేతల తీరుపై మండిపడ్డ మంత్రి

2 లో..

## అయోధ్య చోరీపై ఆర్ఎస్ఎస్ ఆందోళన



- దోషులను కఠినంగా శిక్షించాల్సిందే
- హిందువుల మనోభావాలు దెబ్బతీసిన వారిని వదలరాదు
- ఈ ఘటనతో హిందూ వ్యతిరేక శక్తులకు అవకాశం ఇవ్వరాదు
- విచారం వ్యక్తం చేసిన ఆర్ఎస్ఎస్ ప్రతినిధి దత్తాత్రేయ హోసబలే

**న్యూఢిల్లీ, నీలగిరివార్త :**

అయోధ్య రామ మందిర విరాళాల చోరీ ఘటనపై రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆర్ఎసెస్ ఆందోళన వ్యక్తం చేసింది. రాముడి విరాళాలను దొంగిలించడం తమను తీవ్రంగా బాధిస్తోందని ఆరెస్సెస్ ప్రధాన కార్యదర్శి దత్తాత్రేయ హోసబలే విచారం వ్యక్తం చేశారు. తరతరాలుగా భక్తుల త్యాగాలు, అంకితభావం కారణంగా శ్రీరామ జన్మభూమిలోని ఈ భారీ ఆలయం రూపుదిద్దుకుందన్నారు. ఆలయ నిర్వహణలో మరింత

మిగతా 2వ పేజీలో..



## స్వాధీనం చేసుకున్న విమానం వేలం

### దేశంలో తొలిసారిగా ఈడీ సంచలన నిర్ణయం

దేశంలోనే తొలిసారిగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఈడీ స్వాధీనం చేసుకున్న ఓ విమానాన్ని ఈ-వేలం ద్వారా విక్రయించింది. హైదరాబాద్ జోనల్ ఈడీ స్వాధీనం చేసుకున్న హాకర్ 800 విమానాన్ని విక్రయించేందుకు ఈ నెల 1న ఎంఎస్‌టీసీ ద్వారా ఆక్షన్ నిర్వహించగా.. రూ.3 కోట్లకు అమ్ముడుపోవడం విశేషం.

2 లో..

## రాష్ట్రంలో అద్దం లాంటి రోడ్లు!

- ఈ జులైలో 10 ప్యాకేజీల పనులు ప్రారంభం
- నల్లగొండ-మహబూబ్ నగర్ రోడ్డు పనుల్లో వేగం పెంచాలి
- వర్షాకాలం పూర్తి అయిన తర్వాత మూడు షిఫ్టుల్లో నిర్మాణ పనులు
- 6న కరీంనగర్ జిల్లా హ్యామ్ రోడ్ల పనులకు శంకుస్థాపన
- ఆర్ అండ్ బి అధికారులతో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



**హైదరాబాద్, నీలగిరివార్త:**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో 'న భూతో న భవిష్యతి' రీతిలో రాష్ట్రంలో అద్దం లాంటి రోడ్ల నిర్మాణానికి సంకల్పించామని,అందులో భాగంగా జూన్ 28న నల్లగొండ జిల్లా కనగల్ వేదికగా ముఖ్యమంత్రి చేతుల మీదుగా రాష్ట్ర హ్యామ్ రోడ్ల పనుల పైలాన్ ఆవిష్కరణ చేసుకుని, పనులు ప్రారంభించామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. రానున్న రెండేళ్లలో రాష్ట్రంలో ఏ మూలన చూసిన నాణ్యమైన ఆర్ అండ్ బి డబుల్ రోడ్లు వినియోగంలోకి వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. 'మంచి రోడ్డు - ప్రగతికి సూచిక' అని తాను బలంగా విశ్వసిస్తానని, దీంతో పల్లె పట్టణాలకు కనెక్టివిటీ పెరిగి,గ్రామీణ ప్రాంతాల్లో

మిగతా 2వ పేజీలో..

## రాయలసీమను ఉక్కుసీమగా మారుస్తా

- 'స్టీల్ స్టేట్'గా తీర్చిదిద్దడమే లక్ష్యం
- జేఎస్‌డబ్ల్యూ రాయలసీమ స్టీల్ ప్లాంట్ పనులకు శ్రీకారం
- సున్నపురళ్లపల్లెలో రూ.16,350 కోట్లతో నిర్మాణం
- సీమలో పారాల్సింది నీళ్లు
- జగన్ తీరుపై పరోక్షంగా విమర్శలు
- సిఎం చంద్రబాబునాయుడు వెల్లడి



**అమరావతి, నీలగిరివార్త :**

ఆంధ్రప్రదేశ్‌ను సరికొత్త పారిశ్రామిక హబ్‌గా, ముఖ్యంగా 'స్టీల్ స్టేట్'గా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టంచేశారు. కడప జిల్లాలోని జమ్మలమడుగు మండలం సున్నపురళ్లపల్లెలో రూ. 16,350 కోట్లతో నిర్మించనున్న ప్రతిష్టాత్మక జేఎస్‌డబ్ల్యూ రాయలసీమ స్టీల్ ప్లాంట్ నిర్మాణ పనులను ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఆ తర్వాత విజయనగరం జిల్లాలోని జిందాల్ పారిశ్రామికపార్కును వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడారు. రాయలసీమకు స్వర్ణయుగం ప్రారంభమైందని చంద్రబాబు అన్నారు. దేశంలోనే మొదటిసారిగా గ్రీన్ స్టీల్‌ను ఉత్పత్తి చేసే ప్లాంట్‌ను రాష్ట్రంలో ఏర్పాటు చేస్తున్నామని ఆయన ప్రకటించారు. కేవలం విశాఖ పట్నం మాత్రమే కాకుండా, రాయలసీమ ప్రాంతాన్ని కూడా 'ఉక్కుసీమ'గా మారుస్తామని హామీ ఇచ్చారు. గతంలో స్టీల్ ప్లాంట్ పేరుతో కొందరు ఐరన్ ఓర్‌ను దోచుకుంటూ స్మగ్లింగ్‌కు పాల్పడ్డారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వ హయాంలో రాయలసీమ ప్రాంతానికి రూ. 4 లక్షల కోట్లకు పైగా

మిగతా 2వ పేజీలో..



## మంత్రి కొండా సురేఖతో పిసిసిఎఫ్ భేటీ

- అటవీ సంపద పరిరక్షణ, పచ్చదనంపై కార్యాచరణ
- అమలు చేయాలని నూతన పిసిసిఎఫ్‌కు దిశానిర్దేశం
- మాజీ పిసిసిఎఫ్ సువర్ణను చీరతో సత్కరించిన మంత్రి

రాష్ట్ర అటవీదళాల నూతన ప్రధాన సంరక్షణాధికారి (పిసిసిఎఫ్)గా బాధ్యతలు స్వీకరించిన వినయ్ కుమార్ శుక్రవారం అటవీ శాఖ మంత్రి కొండా సురేఖను జూబ్లిహిల్స్‌లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ వారికి శుభాకాంక్షలు తెలిపారు.

2 లో..

## ఉస్మానియా వైద్యులు అరుదైన చికిత్స

- అవయవ మార్పిడిలో రికార్డు సృష్టి
- వైద్యులను సన్మానించిన మంత్రి దామోదర




**హైదరాబాద్, నీలగిరివార్త :**

నగరంలోని ఉస్మానియా ఆస్పత్రిలో 5 అవయవాల మార్పిడి శస్త్రచికిత్సను వైద్యులు విజయవంతంగా పూర్తి చేశారు. దీంతో వైద్యులను వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర నరసింహ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'తెలంగాణ రాష్ట్ర వైద్య రంగంలో సరికొత్త అధ్యాయం లిఖించబడింది. దేశ వైద్య చరిత్రలోనే అత్యంత అరుదైన ఘనతను ఉస్మానియా ప్రభుత్వ ఆస్పత్రి సొంతం చేసుకుంది. అవయవ దానం అనేది మహాదానం, ఈ సందేశాన్ని సమాజంలోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లాల్సిన అవసరం ఉంది.' అని అన్నారు. ఉస్మానియా ప్రభుత్వ ఆస్పత్రిలో తొలిసారిగా 5 అవయవాల మార్పిడి శస్త్రచికిత్సను వైద్యులు అత్యంత విజయవంతంగా పూర్తి చేశారు. సుమారు 36గంటలపాటు ఎంతో క్లిష్టంగా సాగిన ఈ శస్త్రచికిత్సను విజయవంతం చేసిన డాక్టర్ మధుసూదన్ నేతృత్వంలోని వైద్య బృందాన్ని

మిగతా 2వ పేజీలో..

## ప్రమాదంలో తక్షశిల పురావస్తు సంపద

- ఆందోళన వ్యక్తం చేసిన యునెస్కో
- అక్కడ చేపట్టిన పనులను ఆపాలని పాకిస్తాన్ ప్రభుత్వానికి ఆదేశం



**ఇస్లామాబాద్, నీలగిరివార్త డెస్క్:**

అవిభక్త భారతదేశంలో తక్షశిల ఓ విశ్వవిద్యాలయం. ఆర్య చాణక్యుడు అక్కడ ఏర్పటు చేసిన విశ్విద్యాలయం అప్పట్లోనే ప్రపంచ ప్రసిద్ధి గాంచింది. అయితే భారత్‌పై విదేశీ దండయాత్రల్లో దీనిని కూడా ధ్వంసం చేశారు. చివరు దేశ విభజనలో అది పాక్ భూభాగంలోకి వెళ్లింది. ఇప్పుడు అక్కడి పురావస్తు సంపద ప్రమాదంలో పడిందని యునెస్కో తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది.పాకిస్థాన్‌లోని ప్రాచీన పురావస్తు క్షేత్రం తక్షశిలలో ప్రభుత్వం చేపట్టిన సంరక్షణ పనులపై యునెస్కో తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ప్రపంచ వారసత్వ జాబితాలో ఉన్న ఈ చారిత్రక కట్టడాల్లో చేపట్టిన పనులు అసలు నిర్మాణాల ప్రామాణికత, చారిత్రక విలువను దెబ్బతీసేలా ఉన్నాయని హెచ్చరించింది. ఈ మేరకు పనులను

మిగతా 2వ పేజీలో..

# సవాళ్లు విసరడం.. పారిపోవడం అలవాటే

- రేవంత్, మంత్రుల తీరే ఇందుకు నిదర్శనం
- మాజీమంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి విమర్శలు

**హైదరాబాద్, నీలగిరివార్త :** ప్రతిపక్ష పార్టీలకు సవాల్ విసరడం, పారిపోవడం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి వెన్నతో పెట్టిన విద్య అని మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి విమర్శించారు. మంత్రులు కూడా అదేతరహాలో ఉన్నారని మండిపడ్డారు. ఇందుకు తాజాగా మంత్రులు వ్యవహరించిన తీరే నిదర్శనమని అన్నారు. తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ నాయకులకు సవాల్ విసిరి తోక ముడిచిన కాంగ్రెస్ మంత్రుల డొల్లతనం బయట పడిందని, మంత్రులు పోలీసులను అడ్డంపెట్టుకొని పారిపోయారని ఆరోపించారు. గతంలో సవాల్‌చేసిన రేవంత్ రెడ్డి ప్రెస్‌క్లబ్‌ను కల్లు కాంపౌండ్‌తో పోల్చి పారిపోగా, కొడంగల్‌లో ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటానని చెప్పి మూడు నెలల్లోనే మల్కాజీగిరి ఎంపీగా పోటీ చేశారని ఎద్దేవా చేశారు. ఉద్యమం జరిగినప్పుడు గుర్తుకు రాని గన్‌పార్క్ కాంగ్రెస్ మంత్రులకు ఇప్పుడు గుర్తొచ్చిందా ? అంటు ప్రశ్నించారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌పై మంత్రులు అహంకారంతో మాట్లాడుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వం వద్ద సమాధానం లేనప్పుడే ప్రతిపక్ష నాయకులను అరెస్టులు చేస్తారని మండిపడ్డారు. ఏదేని సమస్యపై రేవంత్‌రెడ్డి డిఫెన్స్‌లో పడగానే బండి సంజయ్ తెరపైకి వస్తాడని, బండి సంజయ్ డిఫెన్స్‌లో పడగానే ముఖ్యమంత్రి తెరపైకి వస్తాడని విమర్శించారు. అమృత్ టెండర్‌లో ముఖ్యమంత్రి బావమరిది సృజన్‌రెడ్డి కుంభకోణంపై కేంద్రానికి లేఖ రాస్తే చర్యలు ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు. బొగ్గు కుంభకోణం జరిగిందని కేంద్రానికి లేఖ రాస్తే ఇంతవరకు చర్యలే లేవని అన్నారు. కేటీఆర్ హరీష్ రావు సెగకు మంత్రులు ఒక్కొక్కరు బయటకు వస్తున్నారని, ఇక ముందు ఇలాంటివి



చాలా జరుగుతాయని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ నాయకుల ఆరోపణలతో సింగరేణిలో బొగ్గు మాయం పై మంత్రి భట్టి విజిలెన్స్ విచారణకు ఆదేశించారని వెల్లడించారు. అప్పులపై, గురుకులాల్లో జరిగిన అవినీతిపై చర్చకు స్వయంగా సవాల్ విసిరిన కాంగ్రెస్ మంత్రులు, చర్చకు హాజరు కాకుండా వెనక్కి పారిపోవడం వారి పిరికితనానికి నిదర్శనం అన్నారు.

## కాంగ్రెస్, బిఆర్ఎస్ నేతల నటన అద్భుతం

**కేంద్రమంత్రి బండి సంజయ్ ఎద్దేవా**



**హైదరాబాద్, నీలగిరివార్త :** కాంగ్రెస్, భారాస నేతల నటన అద్భుతంగా ఉందని, బిగ్‌బాస్ షోను తలపిస్తోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఎద్దేవా చేశారు. ప్రజలు మీ నాటకాలు చూసి నవ్వుకుంటున్నారు. అబద్దాలకు ఆస్కార్ అవార్డు ఇస్తే రెండు పార్టీలూ అర్హత సాధిస్తాయని అన్నారు. గురుకులాల టెండర్లు, తెలంగాణ అప్పులతోపాటు అవినీతి, అక్రమాలపైనా చర్చిద్దాం రండి. మా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు ఆధ్వర్యంలో తేదీ, సమయం, వేదిక నిర్ణయిస్తాం. కాంగ్రెస్, భారాస పాలనా వైఫల్యాలను ప్రజల ముందుంచేందుకు మేం సిద్ధం.. అని సంజయ్ అన్నారు.

## నెలరోజుల పసికందు కిడ్నాప్ ఛేదన

**72 గంట్లలోనే కిడ్నాపర్ల అరెస్ట్.. పాప సేఫ్- సీపీ రమేశ్ రెడ్డి వివరాలు వెల్లడి**

**హైదరాబాద్, నీలగిరివార్త :** నెలరోజుల పసికందు కిడ్నాప్ కేసును సైబరాబాద్ చందానగర్ పోలీసులు 72గంటల్లో ఛేదించారు. కేసుకు సంబంధించిన వివరాలను సిపి రమేష్ రెడ్డి వెల్లడించారు. గత నెల 30వ తేదీ అర్ధరాత్రి 2గంటల ప్రాంతంలో లింగంపల్లి రైల్వేస్టేషన్ సమీపంలో నిద్రిస్తున్న మహిళ వద్ద నుంచి నెల రోజుల వయస్సు గల ఆడశిశువును కిడ్నాప్ చేసిన ఘటనపై సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగాయి. ఈ కేసును అత్యంత ప్రాధాన్యంగా తీసుకొని 72 గంటల్లోనే కేసును ఛేదించి పాపను సురక్షితంగా రక్షించారు. పశ్చిమబెంగాల్‌కు చెందిన సాధిక మక్సూద్ అనే మహిళకు సంతానం లేకపోవడంతోపాపను అక్రమంగా తెప్పించుకునేందుకు కుట్ర పన్నినట్లు గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. 'ఆమె బ్యూటీ పార్లర్‌లో పనిచేస్తున్న నిమ్మి జహాన్, రహనుమా అలీ సహాయం కోరింది. లింగంపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో రోడ్డుపై నిద్రిస్తున్న కర్ణాటక కు చెందిన కుటుంబం వద్ద నుంచి పసికందును ఎత్తుకెళ్లి ఆటోలో ఎత్తుకెళ్లారు. ఈ శిశువును తీసుకురావడానికి కిడ్నాపర్లకు సాధిక మక్సూద్ రూ.1.50 లక్షలు చెల్లించినట్లు విచారణలో తేలింది. అనంతరం పాపతో కలిసి కోల్‌కతాకు వెళ్లేందుకు రైల్వే టికెట్లు కూడా బుక్ చేసుకున్నప్పటికీ, వేగంగా స్పందించి వారిని అదుపులోకి తీసుకుని పాపను రక్షించాం' అని తెలిపారు. ఈ కేసులో ఏ1 మొహమ్మద్ జుబెర్, ఏ2 మొహమ్మద్ ఇర్ఫాన్, ఏ3 సాధిక మక్సూద్, ఏ4 నిమ్మి జహాన్, ఏ5 రహనుమా అలీలను అరెస్ట్ చేసామన్నారు.

## విజన్ లేని నేత రేవంత్ రెడ్డి

**దారుణ పరిస్థితుల్లో తెలంగాణ : గండ్ర**

**జయశంకర్ భూపాలపల్లి, నీలగిరివార్త :** రాష్ట్రం ఓ విజన్ లేని నాయకుడి చేతిలో అల్లాడిపోతుందని, సీఎం రేవంత్ రెడ్డి అసత్యపు ప్రచారాలతో పబ్బం గడుపుతున్నాడన్నారని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి మండిపడ్డారు. బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో గండ్ర మీడియా సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక జిల్లా ప్రధాన దవాఖాన పరిస్థితి ప్రశ్నార్ధకంగా మారిందన్నారు. పోస్టుమార్టం కోసం వచ్చిన శవాల మాంసాలను కుక్కలు పీక్కుతినే దీనస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను మర్చిపోయి ప్రతి పక్షాలను తిట్టడమే లక్ష్యంగా పని చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ ముందు చూపుతో రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి చేస్తే విజన్ లేని రేవంత్ రెడ్డి పాలనలో రాష్ట్ర ప్రజలు ఇబ్బందిపడుతున్నారన్నారు.

## ఘట్కేసర్ వద్ద రైలుకింద పడి దంపతులు ఆత్మహత్య

**వరంగల్ జిల్లా పాపయ్యపేటకు చెందిన వారుగా గుర్తింపు**



**హైదరాబాద్, నీలగిరివార్త :** మేడ్చెల్ జిల్లా ఘట్కేసర్ సమీపంలో రైలు కిందపడి దంపతులు మృతిచెందిన ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. గురువారం రాత్రి ఈ విషాద ఘటన చోటుచేసుకుంది. మృతులు వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం పాపయ్యపేట గ్రామానికి చెందిన రవి కుమార్, శిరీషగా గుర్తించారు. ఘట్కేసర్- బీబీనగర్ రైల్వే మార్గంలో రైలు కిందపడి దంపతులు మృతిచెందారు. విషయం తెలిసిన వెంటనే జీఆర్పీ పోలీసులు ఘటనాస్థలానికి చేరుకున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దంపతుల మృతి సమాచారాన్ని కుటుంబసభ్యులకు తెలియజేశారు.

## అమాంతంగా పెరిగిన బంగారం ధరలు

**మళ్లీ లక్షా 50 వేలు దాటిన తులం బంగారం ధర**

**న్యూఢిల్లీ, నీలగిరివార్త :** బంగారం ధరలకు మళ్లీ రెక్కలొచ్చాయి. తగ్గినట్లే తగ్గిన పసిడి ధర అమాంతం పెరిగిపోయింది. అంతర్జాతీయ ధరలను అనుసరించి మళ్లీ రూ.1.50 లక్షల స్థాయికి చేరుకుంది. 10గ్రాముల మేలిమి పసిడి ధర ఒక్కరోజులోనే రూ.3300 మేర పెరిగింది. వెండి సైతం కిలో రూ.5వేలు పెరిగి రూ.2.45 లక్షలకు చేరుకుంది. దిల్లీ బులియన్ మార్కెట్‌లో 10 గ్రాముల పసిడి ధర గురువారం రూ.1,47,500గా ఉండగా రూ.1,50,800కి చేరింది. వెండి రూ.2.40 లక్షల నుంచి రూ.2.45 లక్షలకు పెరిగింది. అంతర్జాతీయంగా పసిడి ధర ఔన్సు ఒక్కరోజులో 57 డాలర్లు పెరిగి 4,181 డాలర్లకు చేరుకోగా.. వెండి ఔన్సు 2.44 శాతం పెరిగి 62.45 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. జులై 8న రాబోయే ఫెడ్ మినిట్స్ బంగారం ధరలను దిశా నిర్దేశం చేసే అవకాశం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.


## స్వాధీనం చేసుకున్న విమానం వేలం

**దేశంలో తొలిసారిగా ఈడీ సంచలన నిర్ణయం**

**హైదరాబాద్, నీలగిరివార్త :** దేశంలోనే తొలిసారిగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఈడీ స్వాధీనం చేసుకున్న ఓ విమానాన్ని ఈ-వేలం ద్వారా విక్రయించింది. హైదరాబాద్ జోనల్ ఈడీ స్వాధీనం చేసుకున్న హాకర్ 800 విమానాన్ని విక్రయించేందుకు ఈ నెల 1న ఎంఎస్‌టీసీ ద్వారా ఆక్షన్ నిర్వహించగా.. రూ.3 కోట్లకు అమ్ముడుపోవడం విశేషం. హాకర్ 800 విమానం అనేది అంతకుముందు ఫాల్కన్ పోంజీ కేసు ప్రధాన నిందితుడు అమర్‌దీప్ కుమార్‌కు చెందినది. అయితే అమర్‌దీప్ నకిలీ ఇన్వాయిస్ డిస్కౌంటింగ్ పేరుతో రూ.792 కోట్ల మోసానికి పాల్పడినట్టు ఈడీ తేల్చింది. దర్యాప్తులో భాగంగా ఈ విమానాన్ని గత మార్చి 7న ఈడీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఆ తర్వాత.. చట్టపరమైన ప్రక్రియ ద్వారా, పీఎంఎల్ఏ అడ్జుడికేటింగ్ అథారిటీ అనుమతితో దీనిని ఈ-వేలంలో రూ.3 కోట్లకు విక్రయించారు. ఈ సొమ్మును బాధిత పెట్టుబడిదారులకు తిరిగి చెల్లించనున్నారు. కాగా.. ఈ కేసులో ఇప్పటికే ముగ్గురు అరెస్ట్ అవ్వగా, దర్యాప్తు కొనసాగిస్తున్నట్టు ఈడీ తెలిపింది. స్వాధీనం చేసుకున్న విమానాన్ని పూర్తిగా ఆన్‌లైన్ విధానంలో విక్రయించడం దేశంలో ఇదేతొలిసారి. ఆస్తుల విక్రయ ప్రక్రియలో పారదర్శకత, పోటీ వాతావరణం కల్పించడం సహా ప్రభుత్వ ఆదాయాన్ని పెంచే దిశగా ఈ విధానం ఉపయుక్తమవుతుందని అధికారులు భావిస్తున్నారు.

## నేడు అమెరికా స్వాతంత్ర్య దినోత్సవం

**వాషింగ్టన్, నీలగిరివార్త డెస్క్:** అగ్రరాజ్యం అమెరికా జూలై4న స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకుంటోంది. అమెరికాకు 1776లో స్వాతంత్ర్యం లభించింది. మరి అంతకుముందు అది ఒకే దేశంగా ఉండేది కాదు! బ్రిటిష్ పాలనలోని 13 వలస రాజ్యాల సమాహారంగా ఉన్న ప్రాంతం తదుపరి ప్రత్యేక దేశంగా, అమెరికాగా అవతరించింది. 'ప్రాతినిధ్యం లేనిదే పన్ను లేదు' అనే నినాదంతో ఈ రాజ్యాలన్నీ బ్రిటిష్ పాలనకు ఎదురు తిరిగాయి. చివరకు 1776 జులై 4న పదమూడు వలస రాజ్యాలు స్వాతంత్ర్యం ప్రకటించుకొని.. అన్నీ కలిసి అమెరికాగా అవతరించాయి. అమెరికాలో ప్రస్తుతమున్న



రాష్ట్రాల సంఖ్య 50. కానీ స్వాతంత్ర్యం వచ్చేనాటికి అట్లాంటిక్ తీరంలోని 13 రాష్ట్రాలు మాత్రమే అందులో భాగంగా ఉండేవి. అనేక కొనుగోళ్లు, యుద్ధాలు, ఒప్పందాలతో మిగతా రాష్ట్రాలను వాషింగ్టన్ దక్కించుకుంది.

## అబద్ధాలైతే రాజీనామా చేస్తా : మంత్రి జూపల్లి



**హైదరాబాద్, నీలగిరివార్త :** తెలంగాణ అప్పులపై సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో చర్చకు సిద్ధమని ప్రకటించిన మంత్రి జూపల్లి కృష్ణారావు సాయంత్రం ప్రెస్‌క్లబ్‌కు చేరుకున్నారు. శుక్రవారం ఉదయం కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌కు ఆయన సవాల్ విసిరారు. సాయంత్రం 5గంటలకు సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌కు వస్తానని చెప్పారు. ఈ మేరకు ప్రెస్‌క్లబ్‌కు చేరుకున్నా ఆయన మాట్లాడుతూ సవాల్‌పై కట్టుబడి ఉన్నందునే వచ్చానన్నారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు కోసం ఎదురుచూస్తున్నానని తెలిపారు. తాను వెనకడుగు వేసి పారిపోయే వ్యక్తిని కానన్నారు.. 'కేసీఆర్, కేటీఆర్, హరీ శ్‌రావుకు 4 పేజీల చొప్పున లేఖలురాశా. ముగ్గురికీ వాట్సాప్‌లోనూ లేఖలు పంపించా. రూ.4.17 లక్షల కోట్ల అప్పు అంటూ హరీశ్ రిటర్న్ లేఖ పంపారు. రూ.8.21లక్షల కోట్ల అప్పు అని లేఖలో చెప్పా. పారిపోవడం మా ఇంటావంటా లేదు. ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా అసత్యాలు ప్రచారం చేస్తున్నారు. లేఖలో తాను ప్రస్తావించి నవి అబద్దాలని నిరూపించగలరా అని మంత్రి ప్రశ్నించారు. తాను చెప్పినవి అబద్దాలైతే రాజీనామాకు సిద్ధం అంటూ పునరుద్ఘాటించారు.

## మంత్రి కొండా సురేఖతో పిసిసిఎఫ్ భేటీ

**హైదరాబాద్, నీలగిరివార్త :** రాష్ట్ర అటవీదళాల నూతన ప్రధాన సంరక్షణాధికారి (పిసిసిఎఫ్)గా బాధ్యతలు స్వీకరించిన వినయ్ కుమార్ శుక్రవారం అటవీ శాఖ మంత్రి కొండా సురేఖను జూబ్లిహిల్స్‌లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో అటవీ సంపద పరిరక్షణ, అటవీ విస్తీర్ణం పెంపు, జీవ వైవిధ్య సంరక్షణ, సామాజిక అటవీ కార్యక్రమాలు, వన మహోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రజల భాగస్వామ్యాన్ని మరింత పెంపొందించడం, ప్రభుత్వ లక్ష్యాలు, అటవీ శాఖ ఆధ్వర్యంలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు, తదితర అంశాలపై వీరిరువురు సమగ్రంగా చర్చించారు. అటవీ సంపదను భవిష్యత్ తరాలకు అందించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు.

## బిఆర్ఎస్ హయాం అప్పలపై తప్పుడు ప్రచారం

మొదటిపేజీ తరువాయి..

2026 జూన్ 30 నాటికి రాష్ట్ర ప్రభుత్వం చేసిన అప్పు రూ.1,86,067 కోట్లుగా ఉందని హరీశ్ రావు పేర్కొన్నారు. మరోవైపు, 2026 మార్చి 18న అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా ప్రభుత్వం చేసిన ఎఫ్ఆర్‌బీఎం, ఇతర అన్ని రకాల రుణాలు కలిపి రూ.3,47,294 కోట్లుగా ప్రకటించారని ఆయన గుర్తు చేశారు. బీఆర్ఎస్ తమ లెక్కలను మార్చడం లేదని, కాంగ్రెస్ మాత్రం సందర్భానుసారంగా అప్పుల అంకెలను మారుస్తోందని విమర్శించారు. తమ అంచనాల ప్రకారం వివిధ మార్గాల ద్వారా ప్రస్తుత ప్రభుత్వం సుమారు రూ.4.5 లక్షల కోట్ల అప్పులు చేసిందని హరీశ్‌రావు ఆరోపించారు. ఈ అంశానికి సంబంధించిన అసెంబ్లీ వీడియోలు, ముఖ్యమంత్రి చేసిన ప్రకటనలు, ఆర్బీఐ అధికారిక గణాంకాలను మంత్రి జూపల్లి వాట్సాప్‌కు పంపినట్లు తెలిపారు. వాటిని పరిశీలించి వాస్తవాలను తెలుసుకోవాలని కోరిన హరీశ్‌రావు, ఇకనైనా అప్పుల అంశంలో తప్పుడు ప్రచారం మానుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి సూచించారు.

## బిఆర్ఎస్ అప్పులు రూ. 8,21,651 కోట్లు

మొదటిపేజీ తరువాయి..

వివరించారు. సింగరేణిలో జరిగిన గత ప్రభుత్వ కాలపు అక్రమ వ్యవహారాలపై తాము విజిలెన్స్ విచారణకు ఆదేశిస్తున్నట్లు ఈ సందర్భంగా భట్టి విక్రమార్క ప్రకటించారు. ఇప్పటికైనా ప్రతిపక్షాలు సోషల్ మీడియాలో, బయటా అబద్ధపు ప్రచారాలు చేయడం మానుకోవాలని హెచ్చరించిన ఆయన, దమ్ముంటే తమతో నేరుగా బహిరంగ చర్చకు రావాలంటూ మాజీ సీఎం కేసీఆర్‌కు సవాల్ విసిరారు. బీఆర్ఎస్ పాలనలో చేసిన అప్పులపై కేసీఆర్ స్పందించాలన్నారు. బీఆర్ఎస్ హయాంలో మొత్తం అప్పు రూ.8.21 లక్షల కోట్లు అని.. మొత్తం అప్పుల్లో గత ప్రభుత్వ బకాయిలు ఉన్నాయని తెలిపారు. అప్పులు అన్నీ వాస్తవాలు కాదా.. వీటిని ఎవరు చెల్లిస్తారని ప్రశ్నించారు. అప్పులపై కేసీఆర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అప్పులను తక్కువ చేసి చూపేందుకే కేటీఆర్, హరీశ్ ప్రయత్నిస్తున్నారని ఉపముఖ్యమంత్రి మండిపడ్డారు. మంత్రిగా పనిచేశానని మర్చిపోయి మరీ హరీశ్ మాట్లాడుతున్నారని..అనేక అంశాలపై అబద్దాలు చెబుతున్నారని వ్యాఖ్యానించారు. వాస్తవాలను ప్రజల దృష్టికి తేవాలన్నారు. బీఆర్ఎస్ నేతల అబద్దాలు ప్రజల్లోకి వెళ్లకూడదన్నారు. సోషల్ మీడియా ద్వారా అబద్ధపు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అబద్దాల పునాదులపై పదేళ్లు పరిపాలించారని..బీఆర్ఎస్ చేసిన అప్పులతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని విరుచుకుపడ్డారు. అప్పుల భారం రాష్ట్రంపై వేసింది నిజం కాదా అని ప్రశ్నించారు. బుకాయింపులు, అసత్యాలతో ఎన్నాళ్లు మోసం చేస్తారంటూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు. హరీశ్‌రావు అనేక విషయాలపై అబద్దాలు చెబుతున్నారు. వాస్తవాలను ప్రజల దృష్టికి తీసుకురావాలి. బీఆర్ఎస్ నేతలు చెప్పే అవాస్తవాలు ప్రజల్లోకి వెళ్లకూడదు. సోషల్ మీడియా వ్యవస్థల ద్వారా తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు. అబద్దాల పునాదులపై పదేళ్లపాటు పరిపాలన చేశారు. బీఆర్ఎస్ నేతలు కావాలనే ప్రభుత్వంపై పదేపదే దుష్ప్రచారం చేస్తున్నారు. ఆ పార్టీ హయాంలో చేసిన అప్పులతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. పదేళ్లు సీఎంగా పనిచేసిన కేసీఆర్‌కు సవాల్ విసురుతున్నాం. 2014 నుంచి 2023 వరకు అప్పులు చేసి రాష్ట్రంపై పెనుభారం వేసింది నిజం కాదా? వివిధ మార్గాల ద్వారా మీరు చేసిన అప్పు రూ.8.21లక్షల కోట్లు. బుకాయింపులు, అసత్యాలతో ఎన్నాళ్లు మోసం చేస్తారు? అప్పులపై నిత్యం మాట్లాడితే రాష్ట్రం పరువు పోతుందని తగ్గాం. మేం వచ్చాక రూ.2.08లక్షల కోట్లు చెల్లించాం.. అన్నారు.

## గుజరాత్‌లో ఉగ్రవాద నెట్‌వర్క్!

**వెలుగులోకి జైష్-ఎ-మహ్మద్ కుట్ర.. మధ్యప్రదేశ్‌లో 8 మంది అరెస్ట్**

**గాంధీనగర్, నీలగిరివార్త డెస్క్ :** గుజరాత్‌లో ఉగ్రవాద నెట్‌వర్క్ ఏర్పాటు కోసం ఉగ్రవాద సంస్థ జైష్-ఎ-మహ్మద్‌చేసిన కుట్ర వెలుగులోకి వచ్చింది. గుజరాత్ యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్.. గుజరాత్, మధ్యప్రదేశ్‌లో 8 మందిని అరెస్ట్ చేసింది. గుజరాత్ ఏటీఎస్ అధికారులు గురువారం గుజరాత్‌లోని బనస్కాంత, పటాన్, నవ్‌సారితో పాటు పొరుగు రాష్ట్రమైన మధ్యప్రదేశ్‌లోని దేవాస్ ప్రాంతంలో ఏకకాలంలో దాడులు నిర్వహించి ఈ 8మందిని అదుపులోకి తీసుకున్నారు. నిందితులను అహ్మద్ గాజీవాలా, ఇబ్రహీం ఘూఘా, ముదస్సిర్ గాజీవాలా, జకారియా దురానీ, ముఫ్తీ ఫౌజాన్ దౌవా, మహ్మద్ అమీన్ పాలన్‌పురి, మహ్మద్ అబ్దుల్ సాఫ్దీ, బిలాల్ దురానీ ఘూఘాగా గుర్తించారు. వీరిలో ముగ్గురు సిద్ధ్‌పూర్, చిఖ్లీలోని మతపరమైన విద్యాసంస్థలతోసంబంధం ఉన్నట్లు తేలింది. నిందితులంతా జైష్-ఎ-మహ్మద్ సంస్థ తరఫున యాక్టివ్‌గా పని చేస్తూ గుజరాత్ వ్యాప్తంగా తమ నెట్‌వర్క్‌ను బలోపేతం చేయడానికి పని చేస్తున్నట్లు అధికారులు నిర్ధారించారు. అంతేకాదు.. ఉగ్రవాద కార్యకలాపాలకు మద్దతుగా రిక్రూట్‌మెంట్లు చేపట్టడానికి ప్లాన్ చేసినట్లు తేల్చారు. అధికారులు అరెస్టైన వారిపై ఉగ్రవాద నిరోధక చట్టాల కింద కేసులు నమోదు చేశారు. డిజిటల్ పరికరాలు,ఆధారాలు స్వాధీనం చేసుకున్నారు.

## అయోధ్య చోరీపై ఆర్ఎస్ఎస్ ఆందోళన

మొదటిపేజీ తరువాయి..

పారదర్శకత, జవాబుదారీతనం ఉండాలని.. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనను ఒక ప్రత్యేకమైన అంశంగా పరిగణించి, ఆలయ నిర్వహణలో ఏవైనా లోపాలుంటే వాటిని సరిదిద్దాలని హోసబలే శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్‌ను కోరారు. ఈ కేసులో దర్యాప్తు జరుగుతున్నందున నిందితులకు శిక్షపడే వరకు సంయమనం పాటించాలని భక్తులకు విజ్ఞప్తి చేశారు. ఈ ఘటనను అవకాశంగా తీసుకొని కొందరు వ్యక్తులు హిందూ వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నారన్నారు. రామమందిర విరాళాల దుర్వినియోగం కేసు నేపథ్యంలో రాజీనామా చేసిన అయోధ్య ఆలయ ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్, ట్రస్టీ అనిల్ మిశ్రాలకు శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్రట్రస్ట్ షోకాజ్ నోటీసులు జారీ చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఆలయ అధికారుల మధ్య జులై 6న జరగనున్న కీలక సమావేశంలో ఈ చర్యలు తీసుకునే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. విరాళాల అవకతవకలకు సంబంధించి లిఖితపూర్వక వివరణ కోరనున్నట్లు తెలిపాయి.

## రాష్ట్రంలో అద్దం లాంటి రోడ్లు!

మొదటిపేజీ తరువాయి..

పరిశ్రమలు వస్తె స్థానికంగానే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు. ఆర్ అండ్ బి శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న పలు పనుల పురోగతిపై డా.బి.ఆర్ అంబేడ్కర్ రాష్ట్ర సెక్రటేరియట్ లో రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఆ శాఖ ఉన్నతాధికారులతో సుదీర్ఘ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆర్ అండ్ బి లోని విభాగాల వారీగా పనుల పురోగతిపై చర్చించిన మంత్రి,చేపట్టిన కీలక పనులు ఏ దశల్లో ఉన్నాయో అధికారులను ఆరా తీశారు. మొదటి ఫేజ్‌లో సుమారు 13 వేల కోట్లతో 6092 కి.మీ రోడ్ల పనులు 34 ప్యాకేజీల్లో చేపట్టనుండగా..ఈ జూలై లోనే 10 ప్యాకేజీల పనులు ప్రారంభం కానున్నాయని తెలిపారు.

## రాయలసీమను ఉక్కుసీమగా మారుస్తా

మొదటిపేజీ తరువాయి..

పెట్టుబడులను తీసుకువచ్చామన్నారు. అంతేకాదు స్థానికంగా పరిశ్రమలు స్థాపించి ఇక్కడి యువతకే ఉపాధి కల్పిస్తామని భరోసా ఇచ్చారు. గతంలో అనంతపురం జిల్లాలో కియా పరిశ్రమను తీసుకురావడం వల్ల ఆ ప్రాంత రూపురేఖలు మారాయన్నారు. ఇప్పటివరకూ అక్కడ 19 లక్షల కార్లు తయారయ్యాయని గుర్తుచేశారు. రాయలసీమకు ఎవరి వల్ల నష్టం జరిగిందో ప్రజలు చరిత్రను ఒకసారి గుర్తుచేసు కోవాలని కోరారు.

## ఉస్మానియా వైద్యులు అరుదైన చికిత్స

మొదటిపేజీ తరువాయి..

వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వైద్యుల ప్రతిభను, వారి అంకితభావాన్ని మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. అవయవదానం అనేది మహాదానమని, ఈ సందేశాన్ని సమాజంలోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## ప్రమాదంలో తక్షశిల పురావస్తు సంపద

మొదటిపేజీ తరువాయి..

వెంటనే నిలిపివేయకపోతే తక్షశిలను 'వరల్డ్ హెరిటేజ్ ఇన్ డేంజర్' జాబితాలో చేర్చడంతో పాటు, అవసరమైతే ప్రపంచ వారసత్వ హోదానూ రద్దు చేస్తామని పాకిస్థాన్ అధికారులను హెచ్చరించినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెలువడ్డాయి. పంజాబ్ ప్రావిన్స్‌లోని రావల్పిండి జిల్లాలో ఉన్న తక్షశిల.. దక్షిణాసియాలోనే అత్యంత ప్రాచీన బౌద్ధ విద్యా కేంద్రాల్లో ఒకటిగా గుర్తింపు పొందింది. మెసోలిథిక్ కాలానికి చెందిన గుహ, నాలుగు ప్రాచీన పట్టణాల అవశేషాలు, బౌద్ధ విహారాలు, మసీదు, మదరసా వంటి నిర్మాణాలతో ఈ ప్రాంతం విశేష చారిత్రక ప్రాధాన్యం కలిగి ఉంది. భారత ఉపఖండంలోని పట్టణ నాగరికత అభివృద్ధికి తక్షశిల ప్రత్యక్ష సాక్ష్యంగా నిలుస్తోందని యునెస్కో పేర్కొంటోంది. ఈ ఏడాది మార్చిలో ఓ సందర్శకుడు తక్షశిలలో జరుగుతున్న పనులకు సంబంధించిన ఫొటోలు, వివరాలను ప్యారిస్‌లోని పాకిస్థాన్ శాశ్వత ప్రతినిధి కార్యాలయానికి పంపించాడు. అసలు రాతి గోడలను తొలగించి కొత్త నిర్మాణాలు చేపట్టడం, పాత గోడల ఎత్తు పెంచడం వంటి చర్యలు చారిత్రక కట్టడాల ప్రామాణికతకు విఘాతం కలిగిస్తున్నాయని ఆయన ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదులతో జూన్ 12న యునెస్కో ప్రతినిధులు, పాకిస్థాన్ పురావస్తు శాఖ, జాతీయ వారసత్వ మంత్రిత్వ శాఖ అధికారులు కలిసి తక్షశిల మ్యూజియాన్ని పరిశీలించారు. ప్రపంచ వారసత్వ కట్టడాల గోడలను సిమెంట్‌తో నిర్మించడం, పురాతన గోడల స్థానంలో కొత్త రాతి నిర్మాణాలు చేపట్టడం, గోడల ఎత్తు పెంచడం యునెస్కో నిబంధనలకు విరుద్ధమని అధికారులు పేర్కొన్నారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

# దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ జన్మదిన వేడుకలు

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వృద్ధాశ్రమంలో బ్రెడ్ పండ్లు పంపిణీ

నియోజకవర్గ వ్యాప్తంగా జన్మదిన వేడుకలు

వేలాదిగా తరలివచ్చిన కార్యకర్తలు

తమ నాయకుడి జన్మదినం పురస్కరించుకొని నియోజకవర్గ వ్యాప్తంగా కేకు కోసి శుభాకాంక్షలు

దేవరకొండ పట్టణ మండల అధ్యక్షులు పట్టణ ముస్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ జన్మదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం స్థానిక మహాలక్ష్మి మహిళా వృద్ధుల ఆశ్రమంలో వృద్ధులకు పండ్లు బ్రెడ్ అందించి జన్మదిన వేడుకలను పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ వివిధ మండలాల ప్రజా ప్రతినిధులు పార్టీ సీనియర్ నాయకులు మహిళలు పాల్గొనగా జన్మదిన వేడుకలు అత్యంత ఘనంగా శుక్రవారం జరిగాయి .ఈ సందర్భంగా పట్టణంలోని తెలియజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ భవిష్యత్తులో బాలు నాయక్ కు మంత్రి పదవి వరించాలని మరిన్ని సేవా కార్యక్రమాలు నియోజకవర్గ ప్రజలకు సేవలు అందించాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మున్సిపల్ చైర్ పర్సన్ వై చైర్ పర్సన్ లు మాట్లాడుతూ పేద బడుగు ముస్లిం క్రిస్టియన్ బలహీన వర్గాల అభివృద్ధి కోసం పనిచేస్తూ సామాన్య పేద కుటుంబం వచ్చి ఒంటరిగా ఎన్ ఎస్ యు ఐ యూత్ కాంగ్రెస్ దేవరకొండ నియోజకవర్గం ఇన్చార్జిగా పార్టీ కోసం కష్టపడి రెండుసార్లు ఎమ్మెల్యేగా జిల్లా పరిషత్ చైర్మన్ గా మార్కెట్ కమిటీ చైర్మన్గా పేద బడుగు బలహీన వర్గాలకు అందుబాటులో ఉంటూ ప్రజా నాయకుడిగా ఎదిగారని వారు తెలిపారు. ఆయన జన్మదినం కాంగ్రెస్ పార్టీతో పాటు నియోజకవర్గ వ్యాప్తంగా సంబరాలను అంబరాలంటే విధంగా జరుపుకోవడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని తెలిపారు. భవిష్యత్తులో మంత్రి పదవి అధిరోహించాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవరకొండ పట్టణ మున్సిపల్ చైర్ పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు మున్సిపల్ వైస్ చైర్మన్ తబస్సు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నజీర్ అహ్మద్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎండి రైస్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంఎస్ సిరాజ్ ఖాన్ దేవరకొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మారపాకుల సురేష్ గౌడ్, వైయస్ కరుణాకర్, మాజీ మున్సిపల్ చైర్మన్ అలంపల్లి నరసింహ, కౌన్సిలర్లు ఎండి యూనుస్, హనుమంతు సాయి చంద్ర గౌడ్, గాజుల మురళి, ఎస్.కె నవీన్, అంకురి సుమలత రాజేష్, గుద్దేటి సత్యం బిజిలి అంకులమ్మ యాదయ్య, హనుమంతు వెంకటేష్ గౌడ్, పొన్నబోయిన సైదులు, బత్తుల అమర్, అంకూరి ప్రసాదు, శ్రీధర్ రెడ్డి, ఉమేర్, ఉమామహేశ్వర్, చరణ్, తదితరులు పాల్గొన్నారు.





## 16వ వార్డులో మరమ్మతులకు గురైన ప్రధాన రహదారిని పునరుద్ధరించిన కౌన్సిలర్

**దేవరకొండ నీలగిరి వార్త**

16వ వార్డు పరిధిలోని ఎంఆర్ఓ ఆఫీస్ మెయిన్ రోడ్డు పూర్తిగా దెబ్బతినడంతో స్థానికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని గమనించిన స్థానిక కౌన్సిలర్, ప్రజల కష్టాలను దృష్టిలో ఉంచుకుని వెంటనే స్పందించారు.సంబంధిత అధికారులతో మాట్లాడి, ప్రత్యేక చొరవ తీసుకుని ఆ రహదారి మరమ్మతు పనులను వేగవంతం చేయించారు. దెబ్బతిన్న రోడ్డును త్వరితగతిన సరి చేయడంతో స్థానిక ప్రజలు, వ్యాపారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ, "వార్డులో ప్రజలకు ఇబ్బంది కలిగించే ఏ సమస్య అయినా నా దృష్టికి రాగానే వెంటనే పరిష్కరించడానికి కృషి చేస్తాను. అభివృద్ధి పనుల విషయంలో ఎక్కడా రాజీ పడకుండా, వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతాను" అని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, వార్డు ప్రజలు మరియు అధికారులు పాల్గొన్నారు.





## ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన

మారుపాకుల సురేష్ గౌడ్

దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ తోనే నియోజకవర్గ అభివృద్ధి

అనేక అభివృద్ధి కార్యక్రమాలకు అంకురార్పణ చేసిన ఎమ్మెల్యే

జన్మదినం సందర్భంగా కార్యకర్తల శుభాకాంక్షలుతో మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించిన సురేష్ గౌడ్

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ జన్మదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం క్యాంపు కార్యాలయంలో దేవరకొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మారుపాకుల సురేష్ గౌడ్ శాలువతో సన్మానించి పుష్పగుచ్ఛాన్ని అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నిత్యం నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజల సమస్యల పరిష్కార దిశకు అనునిత్యం పాటుపడుతూ ప్రజల పరిష్కారమే ధ్యేయంగా భావించి నియోజకవర్గాన్ని నీటి ప్రాజెక్టులు, విద్యా, వైద్యం, ఆరోగ్యం ,రోడ్లు భవనాలు మౌలిక సదుపాయాలకు కృషి చేస్తూ గడచిన రెండున్నర సంవత్సరాలలోనే గణనీయమైనటువంటి అభివృద్ధిని చేయించి చూయించిన గొప్ప నాయకుడు తన గురువు నేనావత్ బాలునాయక్ కు అన్నారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



## దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన 5 వార్డ్ కౌన్సిలర్

ఎమ్మెల్యే దంపతులను ను శాలువాతో సన్మానించిన సుకన్య సేవ్య నాయక్

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ జన్మదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం క్యాంప్ కార్యాలయంలో జన్మదిన వేడుకలను పార్టీ నాయకులు వివిధ మండలాల ప్రజా ప్రతినిధులు పార్టీ సీనియర్ నాయకులు మహిళలు పాల్గొనగా జన్మదిన వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి .ఈ సందర్భంగా దేవరకొండ పట్టణంలోని ఐదవ వార్డు కౌన్సిలర్ నేనావత్ శ్రీకన్య సేవ్య నాయక్ ఎమ్మెల్యే దంపతులను శాలువతో సన్మానించి స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ భవిష్యత్తులో బాలు నాయక్ కు మంత్రి పదవి వరించాలని మరిన్ని సేవా కార్యక్రమాలు నియోజకవర్గ ప్రజలకు సేవలు అందించాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.



## కోదాడ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

### మంత్రి ఉత్తమ్

**నడిగూడెం నీలగిరి వార్తా ప్రతినిధి :**

కోదాడ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరసి రాష్ట్రంలోనే నెంబర్ స్థానంలో నిలబెడతారని రాష్ట్ర పౌరసరఫరాల, ఇరిగేషన్ శాఖ మంత్రివర్యులు నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. 20 కోట్ల రూపాయలు రూపాయలతో బరాఖత్ గూడెం నుండి మంద నరసింహ గూడెం వరకు నిర్మించిన డబల్ రోడ్డును కోదాడ శాసనసభ్యురాలు నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డితో కలసి మండలంలోని కాగిత రామచంద్రపురం గ్రామంలో శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం విద్యా, వైద్యం, రైతు భరోసా, 200 యూనిట్లు ఉచిత విద్యుత్, రేషన్ కార్డులు,సన్న బియ్యం,ఇందిరమ్మ ఇండ్లు, నిర్మాణంలో ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ. సంక్షేమ పథకాలన్నీ అమలు చేస్తుందని తెలిపారు.కేఆర్సి పురం గ్రామ ప్రజలతో 30 ఏళ్లుగా ఉన్న అనుబంధాన్ని ఎప్పటికీ మర్చిపోలేనని అనటంతో గ్రామ ప్రజలు స్పందించి మీరు మమ్మల్ని కళ్ళల్లో పెట్టుకున్నారు.మేము మిమ్మల్ని గుండెల్లో పెట్టుకుంటామని ఉత్తమ్ దంపతులకు తెలిపారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన మొక్క బిక్షపతి మంత్రి ఉత్తమ్ దంపతులను శాలువా, గజమాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ల ఫోరం మండల కన్వీనర్ బూత్కూరి వెంకటరెడ్డి, స్థానిక సర్పంచ్ చక్రాల ఉమా పిచ్చయ్య, నడిగూడెం కేశవాపురం,బృందావనపురం సర్పంచులు దున్నా శ్రీనివాస్,గోసుల రాజేష్,కంభంపాటి సరిత చైతన్య,కె ఆర్ సి పురం పిఎసిఎస్ చైర్మన్ నాగిరెడ్డి సంధ్యా లింగారెడ్డి, తహసిల్దార్ మంగ,ఎంపీడీవో మల్సూర్ నాయక్, వివిధ శాఖల ప్రభుత్వా అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





## పార్టీ బలోపేతానికి కృషి చేస్తా

### మొక్కా బిక్షపతి

**నడిగూడెం నీలగిరి వార్తా ప్రతినిధి**



మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని నడిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన మొక్క బిక్షపతి అన్నారు. గురువారం నడిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన మొక్క బిక్షపతిని ఎన్నిక ఎన్నిక చేస్తూ తెలంగాణ పిసిసి అధ్యక్షులు బి మహేష్ కుమార్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేసినట్లు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడిపాటి నరసయ్య తెలిపారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడుగా ఎన్నికైన బిక్షపతి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి తనకు మండల పార్టీ అధ్యక్షుడిగా నియామకానికి సహకరించిన రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి, కోదాడ శాసన సభ్యురాలు పద్మావతి రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.2028 వచ్చే శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ గెలుపు లక్ష్యంగా పనిచేస్తానని పార్టీలో అందరినీ సమన్వయం చేసుకుంటూ పనిచేస్తానని తెలిపారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మండల పార్టీ అధ్యక్షుడుకి ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, అభిమానులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ జన్మదిన వేడుకలు

## 16వ వార్డులో ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ జన్మదిన వేడుకలు

కేకు కోసి శుభాకాంక్షలు తెలియజేసిన కోఆప్షన్ సభ్యులు గార్లపాటి దామోదర్

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ జన్మదిన జన్మదినాన్ని పురస్కరించుకొని 16 వ వార్డు లో కోఆప్షన్ సభ్యులు గార్లపాటి దామోదర్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులో ఎస్ టి, ఎస్ సి, బి సి, మైనార్టీ, క్రిస్టియన్ ప్రజలతో పాటు పార్టీ సీనియర్ నాయకులను కార్యకర్తలను మహిళలను ఆహ్వానించి వార్డులో కేకు కోసి పంచి శుభాకాంక్షలు తెలియజేశారు .ఈ సందర్భంగా కోఆప్షన్ సభ్యులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్తకు సముచితమైనటువంటి స్థానాన్ని కల్పించడంలో ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ను మించిన వారు లేరని తెలిపారు. సామాన్య కార్యకర్తలను సైతం ప్రజా ప్రతినిధులుగా తయారు చేసిన ఘనత బాలు నాయక్ బాలు నాయక్ కే దక్కిందని అన్నారు . ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నరసింహ, కాంగ్రెస్ పార్టీ నాయకులు వాస వెంకటేశ్వర్లు, చొల్లేటి కుమారస్వామి ,బొడ్డుపల్లి భీష్మాచారి గుద్దేటి జంగయ్య, బొడ్డుపల్లి రామాచారి, సముద్రాల ఆనంద్, ఆర్ వెంకటేశ్వర్లు, సురేష్, చోల్లేటి భాస్కరాచారి, నీల బుచ్చయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## స్వయం ఉపాధి వైపు యువత అడుగులు వేయాలి

**దేవరకొండ నీలగిరి వార్త**

యువత స్వయం ఉపాధి వైపు అడుగులు వేసి స్వశక్తితో ముందుకు నడవాలని కొండమల్లేపల్లి పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి అన్నారు. కొండమల్లేపల్లి కేంద్రంలో శ్రీకృష్ణ ఇంటర్నెట్ జిరాక్స్ సెంటర్ ను ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాకుడిని అభినందించి శుభాకాంక్షలు తెలియజేసి వ్యాపార అభివృద్ధి సాధించాలని తెలిపారు .ఈ సందర్భంగా డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొండమల్లేపల్లి సర్పంచ్ యుగంధర్ రెడ్డి , చింతకుంట్ల మాజీ సర్పంచ్ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



కార్యకర్తలు ప్రజాప్రతినిధులు నాయకుల సమక్షంలో ఘనంగా జన్మదిన వేడుకలు

వేలాదిగా తరలివచ్చి శుభాకాంక్షలు తెలియజేసి శాలువాలలతో సన్మానం

కేకు కోసి శుభాకాంక్షలు తెలియజేసిన మున్సిపల్ చైర్ పర్సన్

ఎమ్మెల్యే బాలు నాయక్ శుభాకాంక్షలు తెలియజేసిన డీసీసీ అధ్యక్షుడు పున్న కైలాస్ నేత

ఎన్ని జన్మలెత్తినా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల రుణం తీర్చుకోలేను దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**దేవరకొండ నీలగిరి వార్త**

కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల అభిమానాన్ని ఎన్ని జన్మలెత్తినా రుణం తీర్చుకోలేనని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. తన జన్మదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం క్యాంప్ కార్యాలయంలో కార్యకర్తలు నాయకులు ప్రతినిధులు అభిమానులు శ్రేయోభిలాషులు కుటుంబ సభ్యుల సమక్షంలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో క్యాంప్ కార్యాలయానికి సతీమణి జ్యోతి ,కుమారుడు అభిలాష్ నాయక్ కలిసి వచ్చిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ను దేవరకొండ మున్సిపల్ చైర్ పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు శాలువాలతో సన్మానించి పూల మొక్క అందించి భారీ కేకు కోసి స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జులై 3 వ, తన తల్లిదండ్రులు జన్మనిస్తే దేవరకొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పునర్జన్మ ఇచ్చిన రోజని అందుకే లక్షలాదిగా తన పై అభిమానాన్ని చూపిస్తూ ప్రతి సంవత్సరం తన జన్మదిన వేడుకలను కార్యకర్తలే నిర్వహించి శుభాకాంక్షలు తెలియజేయడం తాను ఎన్నటికీ మర్చిపోలేనని తెలిపారు. తనపై తన కుటుంబం పై ఎంతో ప్రేమ అభిమానాలు చూపిస్తూ తన ఎదుగుదలకు అండగా నిలిచారని తెలిపారు. తాను జడ్పిటిసి నుంచి మొదలై రెండుసార్లు ఎమ్మెల్యేగా కొనసాగడానికి కార్యకర్తలే తన బలమని బలహీనత తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడానికి బయలుదేరిన కార్యకర్తలు పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించి బాణాసంచా కాలుస్తూ క్యాంప్ కార్యాలయం చేరుకొని శుభాకాంక్షలు తెలియజేశారు. పండుగ వాతావరణం లో కొనసాగిన జన్మదిన వేడుకలను చూసిన పట్టణ ప్రజలు సైతం జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే బాలు నాయక్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన డిసిసి అధ్యక్షుడు పున్న కైలాస్ నేత.జనం మెచ్చిన నాయకుడు పేదల పాలిట పెన్నిధి హరిజన గిరిజన బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అయిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ జన్మదినం తనకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం కోసం రావడం జరిగిందని తెలిపారు.







నాయకుడు అంటే బాలు నాయకుల ఉండాలని అప్పుడే కార్యకర్తలు నాయకుని యొక్క అడుగుజాడలలో నడుస్తారని తెలిపారు ఈ సందర్భంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి రైస్, మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమునా మాధవరెడ్డి, డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మారపాకుల సురేష్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎం.ఎ సిరాజ్ ఖాన్, హనుమంతు వెంకటేష్ గౌడ్ ,అభిలాష్ నాయక్, బిక్కు నాయక్, శ్రీధర్ రెడ్డి, పొన్నే పోయిన సైదులు, వైయస్ కరుణాకర్, కో ఆప్షన్ మెంబర్ గార్లపాటి దామోదర్, నేతల భాగ్యలక్ష్మి శ్రీనివాస్ యాదవ్ , కిన్నెర హరికృష్ణ, కోర్ర రామ్ సింగ్, మహమ్మద్ నజీర్, గాజుల మురళి, అంకురి సుమలత రాజేష్, ఎండి నవీద్, హనుమంతు సాయి చంద్ర, అజయ్ చంద్ర, ఎండి యునుస్, సేవ్య సుకన్య, బిజిలి అంకులమ్మా యాదయ్య, గుద్దేటి మాధవి సత్యం, ఆంజనేయులు,లచ్చి రామ్, మన్మధ రెడ్డి, సాయి నాయక్, బాబు రామ్ నాయక్, విజయ్,పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నవాబుపేట్ మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడి పదవి సామా వెంకటరెడ్డి కే ఇవ్వాలి





గాంధీ భవన్ లో ధర్నా చేస్తున్న నవాబ్ పేట్ మండల కాంగ్రెస్ నాయకులు

బిఆర్ఎస్ నేతకు గుడిమల్కాపూర్ డైరెక్టర్,మండల ప్రెసిడెంట్

ఎమ్మెల్యే కాలే యాదయ్య హటావో కాంగ్రెస్ బచావో

అధికారం కోసం పూటకో పార్టీ మారే కాలే యాదయ్య ఖబర్దార్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

**నవాబు పెట్ మండలం**

నవాబ్ పేట్ మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఈరోజు గాంధీభవన్లో బిఆర్ఎస్ ఎమ్మెల్యే కాలే యాదయ్య తీరుకు నిరసకు దిగారు. మే 12వ తారీకు నవపేట్ మండల సీనియర్ నాయకులు తిమ్మిరెడ్డి పల్లి మాజీ సర్పంచ్ సామ వెంకట్ రెడ్డి గారికి మండల ప్రెసిడెంట్ గా ప్రొసీడింగ్ కాఫీ ఇవ్వడం జరిగింది. వెంకట్ రెడ్డి గారు గత 30 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో ఉంటూ కష్ట కాలంలో కాంగ్రెస్ పార్టీ జెండా మోస్తూ కార్యకర్తలకు అండగా నిలిచారు. గత పది సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ గురించి కష్టపడుతూ ఎన్నో కేసులు తన పైన టిఆర్ఎస్ ప్రభుత్వం వేసింది.గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్న కాలే యాదయ్య నవపేట్ మండలంలో కరుడుగట్టిన కాంగ్రెస్ నాయకుల పైన కార్యకర్తలను చాలా ఇబ్బంది పెట్టారు.ఇప్పుడు మళ్ళీ కాంగ్రెస్ పార్టీ లోకి వచ్చి పార్టీ కోసం పనిచేసిన వారిపైన కక్ష సాధింపులకు పాటుపడుతున్నారు. అందులో భాగంగానే సామ వెంకట్ రెడ్డికి ఇచ్చిన మండల పార్టీ అధ్యక్షుని నియమకానికి అడ్డుపడుతూ, ఆయన వర్గానికి చెందిన బిఆర్ఎస్ నాయకునికి ఆర్డర్ కాపీ ఇవ్వాలని అధిష్టానం పైన ఒత్తిడి చేస్తూ మరొక ఆర్డర్ తీసుకోవడం జరిగింది. ఆయన కాంగ్రెస్ లోకి వచ్చి 15 మాసాలు మాత్రమే అవుతుంది. వచ్చిన వెంబడే గుడిమల్కాపూర్ డైరెక్టర్ తోపాటు ఇప్పుడు మండల పార్టీ అధ్యక్ష పదవి ఇవ్వడాన్ని మండలంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు జీర్ణించుకోలేక పోతున్నారు. దీనికి నిరసనగా కాంగ్రెస్ పార్టీ నాయకులు గాంధీభవన్లో ఈరోజు ధర్నాకు దిగి ఎమ్మెల్యే కాలే యాదయ్య హటావో కాంగ్రెస్ బచావో అనే నిదానం, సేవ్ కాంగ్రెస్ నినాదాలు చేస్తూ ఎమ్మెల్యే చిత్రపటాన్ని కాల్చడం జరిగింది. ఈ సందర్భంగా మండల నాయకులు మాట్లాడుతూ వాటికోసం పనిచేస్తున్న నాయకులను గుర్తించి పదవులు ఇవ్వాలని, అధికారం కోసం పూటకో పార్టీ మరే వారికి పార్టీలో అవకాశాలు కల్పించవద్దని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సర్పంచులు ,మాజీ సర్పంచ్ లు,మాజీ ఎంపీటీసీ లు,మాజి చైర్మన్ లు,మాజీ డైరెక్టర్ లు యూత్ కాంగ్రెస్ నాయకులు , ఎన్ ఎస్ యు ఐ నాయకులు,కార్యకర్తలు భారీగా పాల్గొని నిరసన తెలుపడం జరిగింది.

## చందంపేట మండలంలోని పోలేపల్లి ఎన్ ఎస్ సి సెంటర్ లో అవకతవకలపై డిపిఓ విచారణ

**చందంపేట దేవరకొండ నీలగిరి వార్త**

చందంపేట మండలం పోలేపల్లి ఎన్ ఎస్ సి సెంటర్ అవకతవకలపై శుక్రవారం జిల్లా అధికారుల విచారణ నిర్వహించారు. సెంటర్లో పనిచేసే ఆయమ్మ జీతం,ఆటో డ్రైవర్, ఆట వస్తువులు,స్కూల్ కోసం తీసుకువచ్చిన ఓమ్ని కారు బిల్లుల చెల్లింపులపై అవకతవకలు జరిగినట్లు,ఆరోపణలు రావడంతో విచారణ నిర్వహించి ప్రాజెక్టు డైరెక్టర్ కు అందజేస్తామని అధికారి రామలింగయ్య తెలిపారు. ఆయనకు పనిచేసిన జీతం ఇవ్వాలని కుటుంబ సభ్యులు అధికారులను కోరారు. ఈ విచారణలో సి బి ఓ అధికారులు, మల్లయ్య, సత్తయ్య పాల్గొన్నారు.




## రామప్రభు చే జెడ్పీహెచ్ఎస్ మియాపూర్ ప్రాథమిక పాఠశాలకు ఫర్నిచర్ పంపిణీ..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..**



మియాపూర్‌లోని జెడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించాలనే లక్ష్యంతో అట్టేపల్లి లక్ష్మీనారాయణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అట్టేపల్లి రామప్రభు ఆధ్వర్యంలో కుర్చీలు, టేబుళ్లు ఇతర ఫర్నిచర్‌ను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అట్టేపల్లి రామప్రభు మాట్లాడుతూ, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. సేవే ధ్యేయంగా అట్టేపల్లి లక్ష్మీనారాయణ చారిటబుల్ ట్రస్ట్ విద్య, వైద్యం, అన్నదానం, పర్యావరణ పరిరక్షణ వంటి అనేక సేవా కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తూ ప్రజలకు అండగా నిలుస్తోందని తెలిపారు.ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు యూసుఫ్ ఖాన్ మాట్లాడుతూ రామప్రభు విద్యార్థుల సంక్షేమాన్ని ఎల్లప్పుడూ ముందుంచుకుని ప్రభుత్వ పాఠశాలలకు అందిస్తున్న సహకారం అభినందనీయమని కొనియాడారు. పాఠశాలకు ఉపయోగపడే ఫర్నిచర్‌ను అందించడం ద్వారా పాఠశాల అభివృద్ధికి విశేష సహకారం అందించారని పేర్కొంటూ, పాఠశాల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అట్టేపల్లి పురుషోత్తం, జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయురాలు వసుంధర, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు యూసుఫ్ ఖాన్, ఉపాధ్యాయులు, రామ్ రెడ్డి, శ్రీను, సాయి గౌడ్, శేఖర్, శ్రీరామ్, ఏఆర్‌పీ టీమ్ సభ్యులు, ట్రస్ట్ సభ్యులు, మీడియా మిత్రులు , పలువురు ప్రముఖులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, విద్యార్థుల భవిష్యత్తు కోసం అట్టేపల్లి లక్ష్మీనారాయణ చారిటబుల్ ట్రస్ట్ చేపడుతున్న సేవా కార్యక్రమాలను పలువురు అభినందించారు.

## పెద్ద అంబర్పేట్ లో శ్రీ అక్షయ కలెక్షన్స్ షోరూం ఘనంగా ప్రారంభోత్సవం

**హయత్ నగర్ నీలగిరి వార్త :**





మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ నాగోల్ సర్కిల్, పెద్ద అంబర్పేట్ డివిజన్ కేంద్రంలోని విగ్నేశ్వర నగర్ కాలనీ, ఏవన్ బేకరీ వెనకాల పెద్ద అంబర్పేట్ లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ అక్షయ కలెక్షన్స్ షోరూం శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి స్థానిక తాజా మాజీ కౌన్సిలర్ వడ్డేపల్లి విద్యా విజేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి నిర్వాహకులతో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..మహిళలకు చీరలంటే ఎంతో మక్కువ. వేడుక ఏదైనా సరే, సాంప్రదాయబద్ధంగా కనిపించాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటారు. అటువంటి మహిళల మనోభావాలను, నేటితరం ఫ్యాషన్ ధోరణులను దృష్టిలో ఉంచుకుని శ్రీ అక్షయ కలెక్షన్స్ షోరూంను ప్రారంభించారని, మహిళల అభిరుచులకు అనుగుణంగా, అత్యద్భుతమైన డిజైన్లతో ఈ షోరూంను అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు.మా షో రూమ్ లో పట్టుచీరల నుండి లైట్ వెయిట్ ఫ్యాన్సీ చీరల వరకు అన్ని రకాల చీరలు అందుబాటులో ఉన్నాయన్నారు. పెళ్లిళ్లు, శుభకార్యాల కోసం హెవీ వర్క్ చీరలతో పాటు, ఆఫీస్ వేర్ మరియు డైలీ వేర్ కోసం లేటెస్ట్ ఫ్యాన్సీ కలెక్షన్స్ అందుబాటులో ఉన్నాయన్నారు. తక్కువ ధరలో అత్యుత్తమ నాణ్యతను అందించడమే మా ప్రధాన లక్ష్యం అని నిర్వాహకులు యాదగిరి తెలిపారు. ప్రతి సామాన్య మహిళ నుండి సెలబ్రిటీల వరకు అందరికీ నచ్చే విధంగా, సరసమైన ధరలకే వీటిని అందిస్తున్నామని తెలిపారు. కేవలం వ్యాపారమే కాకుండా, కస్టమర్ల నమ్మకాన్ని గెలుచుకోవడమే మా ప్రథమ లక్ష్యం, వనస్థలిపురం పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు యాదగిరి కోరారు. ఈ కార్యక్రమంలో గోపాల్ గౌడ్ కుటుంబ సభ్యులు, మరియు షోరూం సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఎస్ఐఆర్ కార్యక్రమంలో ప్రతి దశను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి

**కొవ్వూరు ఆర్డీవో, ఈఆర్వో కె. ఆనందరావు**

కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి

విశాలాంధ్ర - కొవ్వూరు : ప్రత్యేక సమగ్ర సవరణ ( సర్ ) కార్యక్రమాన్ని పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని కొవ్వూరు రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీవో), కొవ్వూరు అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల నమోదు అధికారి (ఈఆర్వో) కె. ఆనందరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కొవ్వూరు మండలం దొమ్మేరు గ్రామంలోని స్వర్ణ గ్రామంలో బీఎల్వోలతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన ఎస్ఐఆర్ కార్యక్రమం పురోగతిని సమగ్రంగా సమీక్షించారు.
ఈ సందర్భంగా ఓటర్ల మ్యాపింగ్, ఇంటింటి ధృవీకరణ, దరఖాస్తుల పరిశీలన, పత్రాల ధృవీకరణ, ఓటరు వివరాల డిజిటైజేషన్ ప్రక్రియలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రతి ఇంటిని తప్పనిసరిగా సందర్శించి అర్హులైన ప్రతి ఓటరును గుర్తించి, వారి వివరాలను ఖచ్చితత్వంతో నమోదు చేయాలని సూచించారు. ఓటర్ల జాబితాలో ఎలాంటి పొరపాట్లు, డూప్లికేట్ నమోదులు లేదా అనర్హుల పేర్లు లేకుండా నిబంధనలకు అనుగుణంగా పరిశీలన చేపట్టాలని తెలిపారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, అవసరమైన ఆధార పత్రాలను పరిశీలించిన అనంతరమే నిర్ణయం తీసుకోవాలని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో బీఎల్వోలు ప్రజలకు ఎస్ఐఆర్ కార్యక్రమంపై పూర్తి అవగాహన కల్పిస్తూ, ఓటర్ల సహకారంతో ఇంటింటి ధృవీకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. డిజిటైజేషన్ ప్రక్రియలో ఎటువంటి జాప్యం లేకుండా రోజువారీ లక్ష్యాలను పూర్తి చేస్తూ పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పూర్తిస్థాయి పారదర్శకతతో నిర్వహించడం ద్వారా ఓటరు జాబితాలను మరింత ఖచ్చితమైనవిగా తీర్చిదిద్దాలని కె. ఆనందరావు పేర్కొన్నారు. ఈ సమీక్ష సమావేశంలో సంబంధిత అధికారులు, బీఎల్వోలు తదితరులు పాల్గొన్నారు



# ప్లాస్టిక్ రహిత సమాజమే లక్ష్యం: విద్యార్థుల్లో చైతన్యం నింపిన వెలుగుబంటి శ్రీనివాస్

కొవ్వురు నీలగిరి వార్త ప్రతినిధి

తాళ్లపూడి అన్నదేవరపేట ఎంపీపీ మెయిన్ పాఠశాలలో 'నో ప్లాస్టిక్ కవర్ డే' సందర్భంగా శుక్రవారం ప్లాస్టిక్ రహిత సమాజ స్థాపనపై విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మానవత మాజీ అధ్యక్షులు, భగవద్గీత పాఠశాల నిర్వాహకులు వెలుగుబంటి శ్రీనివాస్ పాల్గొని విద్యార్థులకు ప్లాస్టిక్ కవర్లకు, క్లాత్ బ్యాగులకు ఉన్న వ్యత్యాసాన్ని వివరిస్తూ, ప్లాస్టిక్ వల్ల పర్యావరణానికి వాటిల్లే నష్టాలను తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులందరితో భవిష్యత్తులో ప్లాస్టిక్ వాడబోమని ప్రతిజ్ఞ చేయించి, వారికి క్లాత్ బ్యాగులను పంపిణీ చేశారు. గతంలో జంక్ ఫుడ్‌కు వ్యతిరేకంగా చేపట్టిన అవగాహన కార్యక్రమం ప్రభావంతో చాలా మంది విద్యార్థులు జంక్ ఫుడ్ మానేశామని చెప్పడం విశేషం. ఈ స్ఫూర్తిని కొనసాగిస్తూ, ఆగస్టు 15 నాటికి జంక్ ఫుడ్ మరియు ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా మానేసిన విద్యార్థులకు ప్రత్యేక ప్రోత్సాహక బహుమతులు అందజేస్తామని శ్రీనివాస్ ప్రకటించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పెన్సిళ్లు, పెన్నులు మరియు ఆట వస్తువులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గెల్లా రాజారత్నం, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.



# జిల్లాల విభజనలో కొవ్వూరు డివిజన్ ఉద్యోగులకు న్యాయం చేయాలి ఏపీటీఎఫ్

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి


.తాళ్లపూడిలో ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఉద్యోగుల విభజన ఉత్తర్వులపై తీవ్ర ఆందోళన వ్యక్తమైంది. జిల్లాల పునర్విభజన ప్రక్రియలో కొవ్వూరు డివిజన్‌కు చెందిన ఉద్యోగులు మరియు ఉపాధ్యాయుల ప్రయోజనాలను దెబ్బతీసేలా ఉన్న నిబంధనలను సవరించాలని ఏపీటీఎఫ్ తాళ్లపూడి యూనిట్ ప్రధాన కార్యదర్శి మల్లిపూడి శోభన్ బాబు డిమాండ్ చేశారు. ఈ మేరకు తాళ్లపూడి తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు దున్నా దుర్గారావు మాట్లాడుతూ, విభజన ప్రక్రియలో లోకల్ కేడర్ ఆర్గనైజేషన్ మరియు ఉద్యోగుల కేటాయింపులకు సంబంధించి జారీ చేసిన పట్టికలో తీవ్ర లోపాలు ఉన్నాయని పేర్కొన్నారు. కొవ్వూరు డివిజన్‌లోని తొమ్మిది మండలాలకు చెందిన ఉద్యోగులు, ఉపాధ్యాయులు తూర్పుగోదావరి జిల్లాను కూడా తమ ఐచ్ఛికంగా ఎంచుకునే అవకాశం ఉండాలని, అయితే ప్రస్తుతం ఉన్న పట్టికలో ఆ అవకాశం లేదని ఆయన తెలిపారు. ఈ సాంకేతిక లోపాన్ని వెంటనే సరిచేసి, ఐచ్ఛికాల పట్టికలో తూర్పుగోదావరి జిల్లాను కూడా చేర్చాలని, తద్వారా ఉద్యోగులకు జరగబోయే అన్యాయాన్ని అరికట్టాలని పాఠశాల విద్యాశాఖ కమిషనర్‌ను కోరుతున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ సమస్య పరిష్కారం కోసం ప్రజా ప్రతినిధుల దృష్టికి కూడా తీసుకెళ్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి సనపల రాజశేఖర్, మండల కార్యవర్గ సభ్యులు గొల్లపల్లి కృష్ణ, రాజారత్నం తదితరులు పాల్గొన్నారు.




# ప్రజల గుండెల్లో నిలిచిపోయే అధికారులు త్రిమూర్తులు వంటివారే ఎమ్మెల్యే ముప్పిడి వేంకటేశ్వర రావు

కొవ్వురు నీలగిరి వార్త ప్రతినిధి

కొవ్వూరు పంచాయతీరాజ్ ఏఈగా సుదీర్ఘకాలం సేవలందించి ఇటీవల పదవీ విరమణ చేసిన చోడిశెట్టి త్రిమూర్తుల సన్మాన కార్యక్రమం శుక్రవారం కొవ్వూరు మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ముప్పిడి వేంకటేశ్వర రావు హాజరయ్యారు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. అధికారి లేదా ప్రజా ప్రతినిధి ప్రజల సమస్యలను పరిష్కరించినప్పుడే వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని, అటువంటి కోవకు చెందిన వ్యక్తి త్రిమూర్తులు అని కొనియాడారు. తన సుదీర్ఘ పదవీ కాలంలో ఎటువంటి అవినీతికి, అక్రమాలకు తావులేకుండా నిబద్ధతతో పనిచేసి త్రిమూర్తులు పదవీ విరమణ చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. స్థానిక నాయకుల అభ్యర్థన మేరకు, ఆయన అనుభవాన్ని దృష్టిలో ఉంచుకుని మరో రెండేళ్లు త్రిమూర్తుల సేవలను వినియోగించుకునేలా ప్రభుత్వానికి సిఫార్సు చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.
అనంతరం ఎంపీపీ కాకర్ల నారాయుడు, టీడీపీ ద్విసభ్య కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, వైస్ ఎంపీపీ వీరమల్ల నారాయణ, ఎంపీడీఓ సిహెచ్. ఎస్వీ రెడ్డి, పంచాయతీ రాజ్ ఏఈ కె. బాలకృష్ణ, డీఈ ఎ. రవి, జడ్పీటీసీ బొంతా వెంకటలక్ష్మి తదితరులు మాట్లాడుతూ.. త్రిమూర్తులు తన శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా త్రిమూర్తులు, అమరావతి దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, కాంట్రాక్టర్లు, పంచాయతీ రాజ్ సిబ్బంది, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.





# ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పేరు వెంకటేశ్వరరావు కుటుంబాన్ని పరామర్శించిన వైయస్ జగన్ కు ఏపీ ఎమ్మార్పీఎస్ కర్నూలు జిల్లా నాయకులు గుండుపోగుల నేపాల్ ధన్యవాదాలు తెలిపారు.

మంత్రాలయం జూలై 3 నీలగిరి వార్త

మంత్రాలయం నియోజకవర్గ కేంద్రంలో ఏపీ ఎమ్మార్పీఎస్ కర్నూలు జిల్లా నాయకులు గుండుపోగుల నేపాల్ ప్రైవేట్ అతిథి గృహంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ
ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పేరు పోగు వెంకటేశ్వరరావు కుమారుడు పేరు పోగు క్రాంతికుమార్ ఆత్మహత్య ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు ప్రభుత్వ పెద్దలు అలాగే ఆంధ్రప్రదేశ్ హోమ్ మినిస్టర్ శ్రీమతి అనిత ఖండించకపోవడం, కనీసం వారి కుటుంబాన్ని పరామర్శించడానికి రాకపోవడం సిగ్గుచేటని ఆంధ్రప్రదేశ్ లోని అన్ని దళిత సంఘాలు మరియు ప్రజా సంఘాలు వారి కుటుంబాన్ని పరామర్శించి, ధైర్యంగా ఉండాలని ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం కొన్ని రోజుల తర్వాత ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పేరు పోగు వెంకటేశ్వరరావు విజయవాడలోని ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి మాట్లాడుతూ నా కుమారుడిది ఆత్మహత్య కాదని ముమ్మాటికి ప్రభుత్వ హత్య అని ఆయన మండిపడ్డారు. చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వానికి నేను ఎన్నికల సమయంలో ప్రచారం చేసి కూటమి ప్రభుత్వానికి విజయానికి నేను ఎంతో కష్టపడ్డానని కానీ నాకు ఈ ప్రభుత్వంలో ఏ మర్యాద కానీ ఏ గౌరవం కానీ దక్కలేదని అయినా కూడా నేను ఎప్పుడూ బాధపడలేదని కానీ నా కుమారుడు విషయంలో నేనే కాకుండా నా కుటుంబం మొత్తం ఎంతో బాధపడ్డామని ప్రభుత్వం నా కుటుంబం వైపు కన్నెత్తి కూడా చూడలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రతిపక్ష నాయకుడు జగన్ మా కుటుంబానికి సపోర్ట్ గా నిలబడాలని ఆయన కోరారు. కొన్ని రోజుల తర్వాత పేరు పోగు వెంకటేశ్వరరావు కుమారుడి ఆత్మహత్య విషయం తెలుసుకొని విజయవాడలోని పేరు పోగు వెంకటేశ్వరరావు కుటుంబాన్ని పరామర్శించడానికి వచ్చిన ఆయన మాట్లాడుతూ పేరు పోగు వెంకటేశ్వర కుటుంబానికి అన్ని విధాలుగా సపోర్ట్ గా ఉంటామని ఆయన తెలిపారు. అనంతరం వైయస్ జగన్మోహన్ రెడ్డి తో వారి కుటుంబం మాట్లాడుతూ మూడు నెలలుగా పోలీస్ స్టేషన్కు పిలంపించుకొని ఏ తప్పు చేయని పేరు పోగు క్రాంతికుమార్ ని చిత్రహింసలకు గురిచేసి, థర్డ్ డిగ్రీ ఉపయోగించి, పోలీసులే వేధించి ప్రాణాలు తీసుకునేలా చేశారని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం వైయస్ జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ కచ్చితంగా ఈ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ప్రభుత్వం మెడలు వంచి పేరు పోగు క్రాంతికుమార్ కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాడుతామని ఆయన తెలిపారు.



# అభివృద్ధిని కుంటి పడేలా చేసింది బిఆర్ఎస్ – పైడిమల్ల నర్సింగ్

నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :

పదేళ్ల కేసీఆర్ పాలనలో సింగరేణి నిధులను ఇతర ప్రాంతాలకు తరలించి సింగరేణి ప్రాంత అభివృద్ధిని కుంటి పడేలా చేసిన గులాబీ పార్టీ నేతలు నేడు సింగరేణి పరిరక్షణ పేరుతో సదస్సు ఏర్పాటు చేసి సింగరేణి గురించి మాట్లాడటం ద్వంద్వ నీతి స్పష్టం చేస్తుందని కాంగ్రెస్ పార్టీ మంచిర్యాల జిల్లా చైర్మన్ పైడిమల్ల నర్సింగ్ అన్నారు. మందమర్రి పట్టణ ప్రెస్ క్లబ్ వేదికగా శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు నిర్వహించిన విలేకరుల సమావేశంలో నర్సింగ్ మాట్లాడుతూ, సింగరేణి పరిరక్షణ సదస్సు పేరుతో గులాబీ పార్టీ నాయకులు హరీష్ రావు, బాల్క సుమన్ లు కార్మికులను, సింగరేణి ప్రాంత ప్రజలను మరోసారి మోసం చేస్తున్నారని అన్నారు. సింగరేణిని, కాంగ్రెస్ పార్టీ విస్మరించిందని, సింగరేణి సంస్థలో అవినీతి జరిగిందని చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. గులాబీ పార్టీ అధికారంలోకి వచ్చిన సమయంలో సింగరేణిలో 65000 మందికి పైగా ఉన్న కార్మికుల సంఖ్య పదేళ్ల కేసీఆర్ పాలనలో ఎంతమేరకు పెరిగిందో చెప్పాలని అన్నారు. ప్రస్తుతం సింగరేణిలో ఉన్న కార్మికుల సంఖ్య ఎంత అని ప్రశ్నించారు. ఓపెన్ కాస్ట్ గనులు వద్దు భూగర్భ గనులు ముద్దు అంటూ అధికారంలోకి వచ్చిన గులాబీ పార్టీ ఇచ్చిన హామీలను విస్మరించి కార్మిక ప్రాంతాలను ఓ.సి.పి.ల పేరుతో బొందల గడ్డగా మార్చి ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక కరువు ప్రాంతాలుగా మార్చారని అన్నారు. సిరుల తల్లి సింగరేణమ్మ సంపద దోచుకొని, దోపిడీ చేసింది గులాబీ దళం అంటూ సింగరేణి డి.ఎం.ఎఫ్.టి, సి.ఎస్.ఆర్ నిధులను ఇతర ప్రాంతాలకు మళ్లించి, ఇక్కడి ప్రాంత అభివృద్ధిని కుంటి పడేలా చేసి కరువు కలుషితమైన పరిస్థితులను కల్పించడం జరిగిందని అన్నారు. ప్రశ్నించిన వారి పై దాడులు చేయడంతో పాటు అనేక అరాచకాలకు పాల్పడిన గులాబీ నేతలను ఎందుకు గెలిపించాలని ప్రశ్నించారు. రాష్ట్ర మంత్రి, స్థానిక ఎమ్మెల్యే మంత్రి వివేక్ చెన్నూరులో ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నారని కొనియాడారు. పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పార్లమెంట్ వేదికగా సింగరేణి రిటైర్మెంట్ కార్మికులకు పెన్షన్ పెంపు కొరకు నిరంతరం కృషి చేస్తున్నారని గుర్తు చేశారు. ఎంపి గా ఉన్న సమయంలో బాల్క సుమన్ ఒక్కసారి సైతం సింగరేణి ప్రాంత సమస్యలపై పార్లమెంట్ లో గళమెత్తలేదని విమర్శించారు. బిఆర్ఎస్ శ్రేణులను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తూ, ఈ ప్రాంతంలో విధ్వంసాలకు ప్రేరేపించడంతో బాల్క సుమన్ జైలు పాలు అయ్యాడని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ వ్యక్తిగత కక్షలకు పాల్పడదని స్పష్టం చేశారు. బిఆర్ఎస్ హయాంలో సింగరేణి దోచు కోవడంతో పాటు బిఆర్ఎస్ నాయకులు ఇష్టానుసారంగా సింగరేణి ఆస్తులను కబ్జా చేశారని విమర్శించారు. సింగరేణి కార్మికులకు ఇచ్చిన అనేక హామీలను బిఆర్ఎస్ పార్టీ విమర్శించడంతో గత సింగరేణి ఎన్నికల్లో బిఆర్ఎస్ అనుబంధ సంఘం టీబీజేకేఎస్ పోటీ చేయలేదని, వారి నేతలు విజిలెన్స్ కేసుల నుండి తప్పించుకునేందుకు ఏఐటీయూసీతో జట్టు కట్టారని విమర్శించారు. గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో సింగరేణి, సింగరేణి కార్మికుల సమస్యలు పట్టించుకున్న పాపాన పోలేదని లేదని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నేరువట్ల శ్రీనివాస్, కనకం రాజు, సుద్దాల రాజ్ కుమార్, ఎండి సామ్యూల్, గడ్డం శ్రీనివాస్, పానుగంటి లక్ష్మణ్, ప్రదీప్, సునీల్, విజయ్, జైపాల్, మంథన లక్ష్మణ్, కాసీపేట సతీష్, అల్లూరి స్వామి ఇరిగిరాల శ్రావణ్, శ్రీరామ్, సంతోష్, కొమురయ్య, శ్రీనివాస్ లు పాల్గొన్నారు.



# ఇంటర్మీడియట్ ప్రైవేట్ కళాశాలలో చదువుతున్న జర్నలిస్ట్ పిల్లలకు ఫీజు రాయితీ కల్పించాలని టీఎస్ జేయు యూనియన్ వినతి

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

టీఎస్ జేయు రాష్ట్ర జిల్లా యూనియన్ ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంటర్మీడియట్ ప్రైవేట్ కళాశాలలో చదువుతున్న జర్నలిస్ట్ పిల్లలకు ఫీజు రాయితీ కల్పించాలని శుక్రవారం మన యూనియన్ ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ జిల్లా విద్యాధికారి సెలవులో ఉండడం వలన సీనియర్ అసిస్టెంట్ ని కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో టీఎస్ జేయు రాష్ట్ర నాయకులు అనిల్ కుమార్ రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ కొల్లూరు శ్రీనివాస్ వేములవాడ ఎన్యుజెఐ అధ్యక్షుడు కొడం కనకయ్య జిల్లా కమిటీ సభ్యులు నరేశ్ నరసింహస్వామి దూస రాజేందర్ చిలుక దేవదాస్ శ్రీనివాస్ రాం కిషన్ రమేష్ నరేందర్ సురేష్ నూక సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



# ఖని చౌరస్తాలో నూతన షాపింగ్ కాంప్లెక్స్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

నీలగిరి వార్త ,గోదావరిఖని:

గోదావరిఖని చౌరస్తాలో నూతనంగా నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్‌ను శుక్రవారం రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. అనంతరం కాంప్లెక్స్‌లోని వివిధ దుకాణాలను పరిశీలించి, యజమానులతో మాట్లాడి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ... గోదావరిఖనిలో వాణిజ్య రంగం రోజురోజుకు అభివృద్ధి చెందడం సంతోషకర మన్నారు. ఇటువంటి నూతన వ్యాపార సముదాయాలు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలను కల్పించడంతో పాటు పట్టణ ఆర్థికాభివృద్ధికి దోహదపడతాయని పేర్కొన్నారు. వ్యాపారులు నాణ్యమైన సేవలు అందిస్తూ వినియోగదారుల విశ్వాసాన్ని పొందాలని సూచించారు.రామగుండం నియోజకవర్గంలో వ్యాపార, వాణిజ్య రంగాల అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ మహంకాళి స్వామి,కాంగ్రెస్ పార్టీ నాయకులు,వ్యాపారవేత్తలు తదితరులు పాల్గొన్నారు.





# జమ్మికుంట తాహసిల్దార్ ను సన్మానించి వినతి పత్రం అందజేసిన ఐదవ వార్డు కౌన్సిలర్..

జమ్మికుంట, నీలగిరి వార్త జులై 3..

జమ్మికుంట తహసిల్దార్ ను సన్మానించిన 5వ వార్డు కౌన్సిలర్ యాట్ల సునీత –ఆశోక్. జమ్మికుంట నూతన తహసిల్దార్,గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన గడ్డం సుధాకర్ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా కౌన్సిలర్ యాట్ల సునీత అశోక్ సన్మానించడం జరిగింది.అనంతరం 5 వ వార్డులో ఉన్న గొస్సవా నీకుంట ఆక్రమణకు గురవుతుందని కావున దానిని సర్వే చేయించి. హద్దులు ఏర్పరిచి చుట్టూ బౌండరీ నిర్మించి, కుంట అక్రమనకు గురికాకుండా కాపాడాలని వార్డు ప్రజలందరి తరఫున కౌన్సిలర్ యాట్ల సునీత అశోక్, వినతి పత్రం అందజేయడం జరిగింది. ఇందుకు తహసిల్దార్ సానుకూలంగా స్పందించి త్వరలోనే ఎం సి, ని పంపించి సర్వే చేపిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. అందుకుగాను కౌన్సిలర్ తాహసిల్దార్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ అసెంబ్లీ సెక్రటరీ రోమాల రాజ్ కుమార్. జిల్లా బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు దాసరి రామ్మూర్తి. శివమణి, అక్షయ్, తదితరులు పాల్గొన్నారు..





# చంద్రపురి కాలనీలో నూతన రేషన్ దుకాణం ప్రారంభం

## మేయర్ కొలగాని శ్రీనివాస్

కరీంనగర్ జూలై 03నీలగిరి వార్త

కరీంనగర్ నగరంలోని 2వ డివిజన్ చంద్రపురి కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రభుత్వ చౌకధరల రేషన్ దుకాణాన్ని కరీంనగర్ నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు పారదర్శకంగా, సులభంగా అందేలా నగరంలో అవసరమైన ప్రాంతాల్లో ప్రజా సౌకర్యాలను విస్తరిస్తున్నామని తెలిపారు. కొత్త రేషన్ దుకాణం వల్ల చంద్రపురి కాలనీతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు మెరుగైన ప్రజా పంపిణీ సేవలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, ప్రజా పంపిణీ వ్యవస్థ సిబ్బంది పాల్గొన్నారు. కొత్త రేషన్ దుకాణం ప్రారంభం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ మేయర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.





# కేంద్ర మంత్రి బండి సంజయ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన తిమ్మాపూర్ బీజేపీ నేతలు

తిమ్మాపూర్ మండలం జులై 3నీలగిరి వార్త



ఎల్ఎండీ కాలనీ (మహాత్మానగర్)లోని మహిళా శిశు వికాస కేంద్రంలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా సీఎస్ఆర్ నిధులతో మహిళలకు ఎలక్ట్రిక్ ఆటోలు, ఉచిత కుట్టు మిషన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమం అనంతరం తిమ్మాపూర్ మండల బీజేపీ నాయకులు కేంద్ర మంత్రి బండి సంజయ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర, మండల అధ్యక్షుడు చింతం శ్రీనివాస్, మాజీ అధ్యక్షుడు సుగుర్తి జగదీశ్వరాచారి తదితర నాయకులు పాల్గొన్నారు. మహిళా సాధికారతకు కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని వారు పేర్కొన్నారు.

# ఈవీఎం గోదామును తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ రెవెన్యూ డి.శ్రీనివాస్ రెడ్డి

కరీంనగర్ జులై 03నీలగిరి వార్త

కరీంనగర్ కలెక్టర్ కార్యాలయం సమీపంలో ఉన్న ఈవీఎం గోదాముసు శుక్రవారం అదనపు కలెక్టర్ రెవెన్యూ డి.శ్రీనివాస్ రెడ్డి రాజకీయ పార్టీ ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రెవెన్యూ డి.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గనిర్దేశాల మేరకు ఎప్పటికప్పుడు ఈవీఎం, వివిప్యాట్ గోదాంను తనిఖీచేసి సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు తెలిపారు. ఈవీఎం ల రక్షణ భద్రతకు సంబంధించిన ఏర్పాట్ల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం గోదాంకి వద్ద సిబ్బంది హాజరు పట్టీని ఆరా తీశారు. ఈవీఎం గోదాం వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈవియం గదుల వి వి ప్యాట్ గదుల ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో అర్బన్ తహసిల్దార్ రాజేష్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి మదుపు మోహన్, బి జె పి పార్టీ ప్రతినిధి నాంపల్లి శ్రీనివాస్ బిఆర్ ఎస్ పార్టీ ప్రతినిధి సత్తినేని శ్రీనివాస్ , ఎంఐఎం పార్టీ ప్రతినిధి ముజీబ్ హుసైన్, సయ్యద్ ఇబ్రహీం,టిడిపి పార్టీ ప్రతినిధి ఎర్రవెల్లి రవీందర్ , సి పి యం పార్టీ ప్రతినిధి నరేష్ బి ఎస్ పి పార్టీ ప్రతినిధి సిరిసిల్ల అంజయ్య ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# రాములపల్లిలో రూ.36 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణానికి శ్రీకారం

హుజురాబాద్, జూలై 3 నీలగిరి వార్త :

కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలంలోని రాములపల్లి గ్రామంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శుక్రవారం శ్రీకారం చుట్టారు ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రామ్ రెడ్డి మాట్లాడుతూ, రూ.36 లక్షల వ్యయంతో సుమారు కిలోమీటర్ మేర సీసీ రోడ్ల నిర్మాణాన్ని చేపట్టామని తెలిపారు. గ్రామంలోని ప్రతి గల్లిలో దశలవారీగా సీసీ రోడ్ల నిర్మాణాన్ని పూర్తిస్థాయిలో చేపట్టి ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పిస్తామని అన్నారు.గ్రామాభివృద్ధికి సహకరిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# ప్లాస్టిక్ భూతాన్ని పారదోలుదాం

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్.

నీలగిరి వార్త ,గోదావరిఖని:

ప్లాస్టిక్ భూతాన్ని పారదోలుదాం పర్యావరణాన్ని కాపాడుదాం అని కళాశాల ఎకో క్లబ్, ఎన్. ఎస్. ఎస్. మరియు ఎన్. సీ. సీ సంయుక్తంగా ఏర్పాటు చేసిన సమావేశంలో గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య జై కిషన్ ఓఝా పిలుపునిచ్చారు. కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్, హైదరాబాద్ వారు తెలంగాణ రాష్ట్రంలో ని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలతో జూన్ నెల మూడవ తేదీన చేసుకున్న ఒప్పంద ప్రకారం – ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించుకోవడాన్ని ప్రోత్సహిస్తుందని పిలుపు నిచ్చారు. ఈ మిషన్ లో భాగంగా నేడు మన కళాశాలలో తొలి అడుగు పడిందన్నారు. పేపర్ ప్లేట్స్ మరియు ప్లాస్టిక్ ప్లేట్స్ ం గ్లాసులు, వాటర్ బాటిల్స్ కి బదులుగా స్టీల్ ప్లేట్స్, స్టీల్ గ్లాసులు మరియు స్టీల్ వాటర్ బాటిల్స్ ఉపయోగిస్తూ పర్యావరణ పరిరక్షణ కోసం పాటు పడతామని అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, ఎన్. ఎస్. ఎస్ వాలంటీర్లు మరియు ఎన్ సి సి క్యాడెట్స్ మరియు కళాశాల ఎకో క్లబ్ మెంబెర్స్ అందరూ కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఆచార్య జై కిషన్ ఓఝా స్టీల్ ప్లేట్స్, వాటర్ బాటిల్స్ మరియు గ్లాసులు స్వచ్ఛందంగా కొనుగోలు చేసి ఎకో క్లబ్ తరుపున వాటిని వితరణ చేశారు.




# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బసంత్‌నగర్‌లో ఆకస్మిక తనిఖీ నిర్వహించిన డీఎంఅండ్‌హెచ్‌వో డా. వై. పవిత్ర.

నీలగిరి వార్త గోదావరిఖని :

పెద్దపల్లి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి (DM&HO) డా. వై. పవిత్ర నేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బసంత్‌నగర్‌ను ఆకస్మికంగా సందర్శించి ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డా. ఎం. శారళి మరియు సిబ్బందితో సమావేశమై పలు కీలక సూచనలు చేశారు.వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని సీజనల్ వ్యాధులు, అలర్జీ, అంటు వ్యాధులు మలేరియా ఫైలేరియా డెంగ్యూ చిక్కును గునియా, రక్త విరోచనాలు నీళ్ల విరోచనాలు, హెపటైటిస్ టైఫాడ్ సంబంధిత కేసులపై ప్రత్యేక అప్రమత్తతతో పనిచేయాలని ఆశా కార్యకర్తలు ఆరోగ్య కార్యకర్తలు ఇంటింటి సర్వే ద్వారా జ్వర గ్రస్తులను గుర్తించి రక్త పరీక్షలు సేకరించి వెంటనే ల్యాబ్‌లో పరీక్షలు నిర్వహించి తగిన చికిత్సలు అందించాలని తెలిపినారు. వర్షాకాలంలో సంభవించే వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించి వారు వ్యాధులకు గురి కాకుండా తెలపాలని కోరినారు. వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సహాయంతో ఎలాంటి అనారోగ్య సమస్యలు అయినా వెంటనే తగిన చికిత్సలు తీసుకోవాలని ప్రజలను కోరినారు.ఆసుపత్రిలో నిర్వహిస్తున్న అన్ని రికార్డులు, రిజిస్టర్లు, నివేదికలను ఎప్పటికప్పుడు పూర్తి వివరాలతో నిర్వహించాలని సూచించారు. ముఖ్యంగా మాతా–శిశు ఆరోగ్య (MCH) సేవలను మరింత మెరుగుపరిచి గర్భిణులు, చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలు అందించాలని తెలిపినారు. నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రభుత్వ ఆరోగ్య సేవల నాణ్యతను పెంపొందించేందుకు ప్రతి సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం ప్రధాన లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ఈ ఆకస్మిక తనిఖీలో వైద్యాధికారి డా. ఎం. శారళి, ఆరోగ్య సిబ్బంది మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రతి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి,సంక్షేమమే లక్షంగా కృషి చేస్తుంది.

## ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్య అందుతోందని.

## పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

పరకాల మండలం పోచారం గ్రామంలో వివిధ గ్రామాలకు సంబంధించిన అంగన్వాడి భవనం, సిసి రోడ్ లను ప్రారంభోత్సవం చేసిన పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి శుక్రవారం పరకాల మండలం పోచారం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో పోచారం, నాగారం గ్రామాలలో నిర్మించిన అంగన్వాడీ భవనములు నాగారం, లక్ష్మీపురం, హైబోద్ పల్లి గ్రామాలలో చేపట్టిన సీసీ రోడ్డు పనులకు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభోత్సవం చేశారు. అనంతరం అంగన్వాడీ చిన్నారులకు అక్షరాభ్యాసం, స్కూల్ యూనిఫామ్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. సంక్షేమ కార్యక్రమాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని,ప్రజలఅవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రతి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలనలో గ్రామాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి,పార్టీలకు అతీతంగా ప్రతీ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యం అన్నారు.కోటి మంది మహిళలను కోటీశ్వర్లు చేయాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారు అని అన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని,గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మోసపోయిన గృహ లక్ష్మి బాధితులకు ఇండ్లను మంజూరు చేస్తామని అన్నారు.



మహిళల ఆర్థిక అభివృద్ధికి దామెరలో పరకాల ఇందిరా మహిళా డైరీని ఏర్పాటు చేస్తున్నామని, దీని ద్వారా పాల విప్లవం తీసుకురాబోతున్నామని అన్నారు.త్వరలో పాల సేకరణ ప్రారంభం చేస్తామని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా,వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తుం దని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు.చిన్నారులకు సురక్షితమైన,సౌకర్యవంతమైన వాతావరణంలో విద్యతో పాటు పోషకాహార సేవలు అందించేందుకు ఆధునిక సౌకర్యాలతో అంగన్వాడీ భవనాలను నిర్మిస్తున్నామని తెలిపారు. వన మహోత్సవంలో భాగంగా పాఠశాల ఆవరణ యందు విద్యార్థులతో కలసి మొక్కలను నాటారు.

# అంధకారంలో భద్రకాళి ఆలయం

## నూనె దీపాల వెల్తురులో అమ్మవారికి పూజలు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

శుక్రవారం రాత్రి సుమారు రెండు గంటల నుండి విద్యుత్ అంతరాయం. జనరేటర్, బ్యాటరీ ఇన్వర్టర్ కోటి రూపాయలు ఆదాయం ఉండే ఆలయానికి లేకపోవడం గమనార్ధం.



# సూర్య తండ సర్పంచ్ బానోతు రాఘవేంద్ర చొరవతో

## 20 ఏళ్ల తర్వాత పునఃప్రారంభమైన సూర్య తండా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

గత 20 సంవత్సరాలుగా మూతపడిన సూర్య తండా గ్రామపంచాయతీ పరిధిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నేడు ఘనంగా పునఃప్రారంభమైంది. నూతనంగా ప్రజల చేత ఎన్నికైన సర్పంచ్ బానోతు రాఘవేంద్ర ప్రత్యేక చొరవ, నిరంతర కృషి, విద్యాశాఖ అధికారులతో సమన్వయం ఫలితంగా ఈ చారిత్రాత్మక ఘట్టం సాకారమైంది.పాఠశాలను వరంగల్ జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) రంగయ్య నాయుడు గారు, గీసుకొండ మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) రవీందర్ ప్రారంభించారు. అనంతరం పాఠశాలను పరిశీలించి నాణ్యమైన విద్య అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సర్పంచ్ బానోతు రాఘవేంద్ర మాట్లాడుతూ, గ్రామంలోని తల్లిదండ్రులతో ప్రత్యేకంగా మాట్లాడి ప్రభుత్వ పాఠశాలల గొప్పతనం, ప్రభుత్వ ఉపాధ్యాయుల సేవాభావం, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, మధ్యాహ్న భోజనం, తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ఉదయం అల్పాహార పథకం వంటి సౌకర్యాల గురించి వివరించి ప్రభుత్వ పాఠశాలలోనే పిల్లలను చేర్పించేలా అవగాహన కల్పించినట్లు తెలిపారు. అదేవిధంగా, ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చేర్పించే తల్లిదండ్రుల ఇంటి పన్ను, నల్లా పన్నును గ్రామపంచాయతీకి తానే చెల్లిస్తానని సర్పంచ్ బానోతు రాఘవేంద్ర



ప్రకటించారు. ప్రభుత్వపాఠశాల బలోపేతమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నూతనంగా నియమితులైన ఇద్దరు ఉపాధ్యాయులు, గీసుకొండ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ శరత్ , సూర్య తండా ఉపసర్పంచ్ వాంకుడోత్ రాధా , గ్రామపంచాయతీ కార్యదర్శి వీరేష్ కుమార్ , కాంగ్రెస్ గ్రామ పార్టీ మాజీ అధ్యక్షులు లావుడియా రాజన్న , గ్రామస్తులు వాంకుడోత్ అమర్ సింగ్, వాంకుడోత్ రాజు, బానోతు నర్సింగం, అజ్మీర నరసింహ, అజ్మీర సారయ్య, వాంకుడోత్ ఓంకార్, ఆంగోతు సక్రు, పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు. 20 ఏళ్ల తర్వాత ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పునఃప్రారంభం కావడం సూర్య తండ గ్రామ చరిత్రలో ఒక చారిత్రాత్మక మైలురాయిగా నిలిచిందని గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# నూతనంగా బాధ్యతలు చేపట్టిన మున్సిపల్ కమిషనర్ టి. వెంకన్నను మర్యాదపూర్వకంగా కలిసి

## 40వ డివిజన్ పరిధిలో వర్షాకాలంలో ఎదురయ్యే ముంపు సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లిన.

## 40 వ డివిజన్ మాజీ కార్పొరేటర్ మరుపల్ల రవి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వర్షాకాలంలో వివిధ చెరువుల వరదనీరు వెళ్ళు వరద కాలువల వద్ద నూతనంగా గృహాలు నిర్మిస్తున్నందున వరద నీరు వెళ్లకుండా ప్రక్కనున్న పంట పొలాలు నీటితో మునిగిపోయి పంటలు దెబ్బతింటాయని 40వ డివిజన్ మాజీ కార్పొరేటర్ మరుపల్ల రవి శుక్రవారం రోజున జీడబ్ల్యూఎంసీ కార్యాలయంలో కమిషనర్వెంకన్న గారికి వినతి పత్రం ఇచ్చినారు దామెర చెరువు బెస్తం చెరువు పుల్లాయకుంట మద్దెల కుంట నుండి వచ్చు వరద నీరు ఉర్సుచెరువుకు వెళ్ళు వరదకాలువను మూసివేసి విల్లాస్ కట్టుతున్నారని విపరీతంగా వర్షం కురిసినచో వరద నీరు బయటికి వెళ్లక పొలాలు మునిగిపోయి రైతుల నష్టపోయే అవకాశాలు ఉన్నాయని మాజీ కార్పొరేటర్ మరుపల్ల రవి కమిషనర్ వెంకన్నకు వివరించినారు విల్లాస్ ముందు వరంగల్ మహా నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టినారని వరద నీరు బయటకు వెళ్లడానికి ఎటువంటి పైపులు వేయలేదన్నారు దీనివలన వర్షం విపరీతంగా కురిసినచో రోడ్డు తెగే అవకాశాలు ఉన్నాయన్నారు వినతి పత్రంపై కమిషనర్ వెంకన్న స్పందించి వెంటనే ఇన్చార్జి సిపి రవీందర్ రాడేకర్ ను పరిశీలించాలని ఆదేశించినారు

ఆషాడ శ్రావణమాసంలలో డివిజన్లోని పలు దేవాలయాలలో బోనాల జాతర జరుగుతున్నందున వరంగల్ మహానగర పాలక సంస్థ ఆధ్వర్యంలో గతంలో వేసిన విధంగా రంగులు వేయించాలని వినతిపత్రం ఇచ్చినారు ఇటీవల నూతనంగా కమిషనర్ పదవి బాధ్యతలు చేపట్టిన కమిషనర్ వెంకన్న కు మాజీ కార్పొరేటర్ మరుపల్ల రవి బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేసినారు





# అరుణోదయ నాగన్న ఇక లేరు

## అనారోగ్యంతో బాధపడుతూ హాస్పటల్ లో మృతి

## ప్రజా గాయకుడికి పలువురు ప్రముఖుల నివాళులు

## నాగన్న మృతి విప్లవోద్యమానికి తీరని లోటు

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి జూన్ 2:**

అరుణోదయ నాగన్న ఇక లేరు అంటే విప్లవోద్యమం, విప్లవ సాంస్కృతికోద్యమం నమ్మలేకుండా పోతుంది. ప్రజాకళాయోదుడు, అరుణోదయ సాంస్కృ తిక సమాఖ్య తెలంగాణా రాష్ట్ర గౌరవాధ్యక్షుడు, సిపిఐ యంయల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ సభ్యులు పరకాలనాగయ్య (నాగన్న) (70) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మధ్యాహ్నం స్పర్శ ఆసుపత్రిలో కన్ను మూశారు. ఆయనకు బార్య, కుమారుడు ఉన్నారు. ఆయన కుటుంబం మొత్తం విప్లవోద్యమం, కళారంగంకు అంకితం అయ్యింది. ఆయన ఏభై ఏళ్ళ పాటు విప్లవ కళారంగంకు సేవలు అందించారు. అరుణోదయ సాంస్కృతిక సంస్థ ఏర్పాటులోనూ, విస్తృతి పరచడంలో చాలా కీలకం అయిన పాత్ర నిర్వహించారు. ముఖ్యంగా విప్లవ గేయాలు, బుర్రకథలు, సాంస్కృతిక ప్రదర్శనలకు బాధ్యత వహించడమే కాక,ప్రజలకు సంబంధించిన అనేక సమస్యలను పాటలుగా రాసి స్వయంగా పాడారు. ఆయన ఖమ్మం జిల్లా తిర్మలాయ పాలెం మండలం రాజారం గ్రామంలో జన్మించారు. పేద గీత కార్మిక కుటుంబంలో జన్మించి గోదావరిలోయ ప్రజా పోరాటాలకు నాయకత్వం వహించారు. గిరిజనులపోడు భూముల సమస్య, యుగానిక ఆకు పోరాటం,సారా వ్యతిరేక పోరాటంతోపాటు తెలంగాణా ఉద్యమంలో ధూంధాంలలో పాల్గొని ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోవడంలో తోడ్పడ్డారు. రైతుకూలీ, కార్మికుల ఉద్యమాలతో మమేకం అయిపోరాడారు. అరుణోదయ సాంస్కృతిక సంస్థ సారదిగా వందలాది కళాకారులకు డప్పు నృత్యం, పాటలు శిక్షణ శిబిరాలు, నృత్యరూపకం అనేకం ఆయన నిర్వహించారు. ఎమర్జెన్సీ సమయంలో మధ్యషేదాన్ని ధిక్కరించి విప్లవ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనేకసార్లు అరెస్టు చేయబడి చిత్రహింసలు, నిర్భందాలు చవిచూశారు. కుటుంబం మొత్తాన్ని విప్లవ కళారంగంకు అంకితం చేసిన త్యాగశీలి. ఆయనకు సిపిఐ యంయల్ న్యూడెమోక్రసీ పార్టీ వినమ్రమైన నివాళి అర్పిస్తుంది. ఆయన మృత దేహాన్ని సందర్శకుల కోసం రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో సాయంత్రం వరకు ఉంచారు. ఆ తర్వాత అక్కడనుండి సిపిఐ యంయల్ న్యూడెమోక్రసీ కార్యాలయానికి తీసుకు వచ్చి ఉంచారు. సాయంత్రం వరకు ఉంచారు. ఆ తర్వాత సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ కార్యాలయానికి తీసుకొచ్చి సందర్శనార్థం ఉంచారు. శనివారం రోజు ఆయన భౌతిక కాయాన్ని ప్రభుత్వ మెడికల్ కళాశాలకు అప్పగిస్తారు. పద్మశ్రీ అవార్డు గ్రహీత ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ, ఎమ్మెల్సీ మధు, జూలూరి గౌరీ శంకర్, సిపిఐ యంయల్ న్యూడెమోక్రసీ జిల్లాకార్యదర్శి బండారి ఐలయ్య, న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు అవునూరి.మధు, విప్లవ కుమార్, సుగుణ రావు, రాష్ట్ర న్యూడెమోక్రసీ కార్యదర్శి పోటు సూర్యం, సిపిఐ యంయల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు,గుర్రం అచ్చయ్య,ఆవుల వెంకటేశ్వర్లు,ఆవులు అశోక్, పుల్లయ్య, సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, నాయకులు బండి రమేష్, కళ్యాణం వెంకటేశ్వరరావు, మాలమహానాడు గుంతేటి వీరభద్రం, సామాజిక కార్యకర్తలు స్పర్శ భాస్కర్, దేవిరెడ్డి విజయ్, రచయిత, కవి జర్నలిస్టు లు ఎన్.తిర్మల్, కట్టేకోల చిన నరసయ్య, జర్నలిస్ట్ సంఘం నేత చిర్రా రవి, శ్రీనివాస్ తదితరులు నాగన్న భౌతికకాయం సందర్శించి విప్లవ జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా పలు సంఘాల నాయకులు, రాజకీయ పార్టీల నాయకులకు సిపిఎంఎల్ నాయకులు సిపిఎం పార్టీ నాయకులు మాట్లాడుతూ అరుణోదయ నాగన్న లేని లోటు విప్లవ సాంస్కృతిక ఉద్యమానికి తీరని లోటని







అన్నారు. నాగన్న ప్రజా ఉద్యమాలకు చేసినట్టు సేవలను వారు కొనియాడారు. నాగన్న ఆశయాలను ముందుకు తీసుకుపోయేందుకు ఉద్యమంలో ముందుండి పోరాడటమే అని వారు పేర్కొన్నారు.

## నూతనంగా వరంగల్ పోలీస్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన ఎన్ శ్వేతా రెడ్డి

మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలియజేసిన

గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

శుక్రవారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో నూతనంగా పోలీస్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన శ్వేతా రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలియజేసిన గ్రేటర్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి. ఈ కార్యక్రమంలో శ్రీహరితో పాటు వెల్ది ప్రభాకర్, గోపగోని అఖిల్ తదితరులు పాల్గొన్నారు.



## పరకాల ఇందిరా మహిళా డైరీకి ఎన్‌డీడీబీ మద్దతు

త్వరలో వరంగల్,హనుమకొండ, కాజీపేటలో మార్కెట్‌కు

పరకాల ఇందిరా మహిళా డైరీ పాల ఉత్పత్తులు

నేషనల్ డెయిరీ డెవలప్మెంట్ బోర్డ్ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించిన

పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం యందు ఎన్‌డీడీబీ డి ఆర్ డి ఏ మరియు సెర్ప్ అధికారులతో పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. పరకాల ఇందిరా మహిళ డైరీ ఆధ్వర్యంలో పాడి పరిశ్రమ అభివృద్ధికి చేపట్టనున్న ప్రణాళికలపై సమగ్రంగా చర్చించారు. ఈ సమావేశంలో మొదటి దశ కార్యాచరణలో భాగంగా బల్క్ మిల్క్ చిల్లింగ్ సెంటర్ (బీఎంసీ) ద్వారా పాల సేకరణ చేపట్టి, వరంగల్, హనుమకొండ, కాజీపేట నగరాల్లో పాల మార్కెటింగ్‌ను ప్రారంభించేందుకు కార్యాచరణ ప్రణాళికను ఏర్పాటు చేస్తామని అన్నారు. మహిళా సంఘాల ద్వారా పాడి పరిశ్రమను మరింత బలోపేతం చేసి, గ్రామీణ మహిళలకు స్థిరమైన ఉపాధి, ఆర్థిక స్వావలంబన కల్పిస్తామని అన్నారు. అంతకముందు నేషనల్ డెయిరీ డెవలప్మెంట్ బోర్డ్ (ఎన్‌డీడీబీ) అధికారులు హనుమకొండ వరంగల్ జిల్లా సెర్ప్ అధికారులతో కలిసి దామెర మండలం ల్యాదేళ్ల లో గల పరకాల ఇందిరా మహిళా డైరీ నీ సందర్శించారు. అలాగే సంగెం, నడికూడ మండల కేంద్రాలలో నిర్మిస్తున్న,బల్క్ మిల్క్ చిల్లింగ్ సెంటర్ లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌డీడీబీ అధికారులు, సెర్ప్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## యూజీడీ ప్రాజెక్టు పురోగతిపై కేఎఫ్‌డబ్ల్యూ వీడియో కాన్ఫరెన్స్

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జీడబ్ల్యూఎంసీ కమిషనర్ వెంకన్న

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ జి డబ్ల్యు ఎం సి పరిధిలో చేపట్టనున్న సమగ్ర అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ యు జి డి ప్రాజెక్టు పురోగతిపై కేఎఫ్‌డబ్ల్యూ ప్రతిని ధులు శుక్రవారం న్యూఢిల్లీ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి. వెంకన్న నగరం నుంచి పాల్గొన్నారు. ఈ సమావేశంలో యూజీడీ ప్రాజెక్టు అమ లులో భాగంగా చేపడుతున్న పర్యావరణ, సామాజిక ప్రభావాల అంచనా అధ్యయనం పురోగతిపై సమగ్రంగా చర్చించారు. ఈఎస్ఐఏ అధ్యయనానికి సంబంధించి ఎన్విరాన్‌మెంట్ ప్రొటెక్షన్ ట్రైనింగ్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (EPTRI) సంస్థ క్షేత్రస్థాయి సర్వే చేస్తున్నదని త్వరలో అవస రమైన ఆమోద ప్రక్రియలు పూర్తి చేసి యూజీడీ ప్రాజెక్టును టెండర్ దశకు తీసుకె ళ్లనున్నట్లు కమిషనర్ పేర్కొన్నారు. ప్రాజెక్టు అమలుతో నగరంలో ఉత్పత్తి అవుతున్న మురుగునీటిని శాస్త్రీయ పద్ధతిలో సేకరించి శుద్ధి చేయడం, చెరువులు, కుంటలు, సహజ జలవనరులను కాలుష్యం నుంచి రక్షించడం, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని సమగ్ర మురుగునీటి నిర్వహణ వ్యవస్థను ఏర్పాటు చేయడం ప్రధాన లక్ష్యాలని సమావేశంలో వివరించారు. అదేవిధంగా పర్యావరణ పరిరక్షణ, ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదల, సామాజిక ప్రభావాల నివారణ, ప్రాజెక్టు అమలులో ప్రజల భాగస్వామ్యం, పునరావాసం అవసరమైతే అనుసరించాల్సిన విధివిధానాలు, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ప్రాజెక్టు అమలుకు తీసుకోవాల్సిన చర్యలపై విస్తృతంగా చర్చించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సీడీఎంఏ అదనపు డైరెక్టర్ త్రిలేశ్వర్, సూపరింటెండింగ్ ఇంజనీర్ రాజ్‌కుమార్, ఈపీటీఆర్ఐ ప్రతినిధి భవాని, కేఎఫ్‌డబ్ల్యూ ప్రతినిధులు యూనస్ నోబాకర్, కిరణ్, ఎంకే బిల్డ్ కన్సల్టెంట్ ప్రతినిధి కె.ఎం. చంద్, ఈఈలు రవికుమార్, మహేందర్, సంతోష్‌బాబు, సంజయ్, మాధవీలత తదితరులు పాల్గొన్నారు.




## 41 డివిజన్ 208 బూత్ ఓటర్లకు SIR ఓటర్ ఫారాల పంపిణీ

బిజెపి జిల్లా నాయకులు కర్నె రవీందర్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

భారత ఎన్నికల సంఘం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ూ×=) కార్యక్రమంలో భాగంగా, 208వ బూత్ పరిధిలోని ఓటర్లకు అవసరమైన ఓటర్ నమోదు, సవరణ ఇతర దరఖాస్తు ఫారాలు విశ్వనాథ కాలనీలో కర్నె రవీందర్ తో కలిసి బి ఎల్ ఏ లత పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కర్నె రవీందర్ మాట్లాడుతూ, ప్రతి అర్హులైన ఓటరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఓటరు జాబితాలో తమ వివరాలను సరిచేసుకోవాలని, ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.



## ఆర్ట్స్ కళాశాల విద్యార్థినికి -కేంద్ర వర్సిటీలో సీటు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలకు చెందిన బీఎస్సీ జియాలజీ విద్యార్థిని తోబాసం హైదరాబాద్ కేంద్ర విశ్వవిద్యాలయంలో ఎంఎస్సీ జియాలజీ కోర్సులో ప్రవేశం పొందినట్లు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థినిని శాలువాతో సత్కరించి అభినందించారు. లక్ష్యంతో కృషి చేస్తే ఉన్నత విజయాలు సాధించవచ్చని ప్రొఫెసర్ సుంకరి జ్యోతి పేర్కొన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ రెహమాన్, జియాలజీ విభాగాధిపతి డాక్టర్ సతీష్, అధ్యాపకులు డాక్టర్ టి. నవీన్, డాక్టర్ సంపత్ కుమార్ పాల్గొని విద్యార్థినిని అభినందించారు.




## వ్యాపార సంస్థలు ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించాలి

బల్దియా కమిషనర్ టి.వెంకన్న.

డి ఆర్ ఎఫ్,టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ ఉన్నతాధికారులతో సమావేశం.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

నగరంలోని వ్యాపార సంస్థలు కమర్షియల్ నిర్మాణాలు ఫైర్ సేఫ్టీ నిబంధనలు కచ్చితంగా పాటించాలని బల్దియా కమిషనర్ టి వెంకన్నఅభిప్రాయపడ్డారు. శు క్రవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో డిఆర్ఎఫ్, టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ ఉన్నతాధికారులతో ఏర్పాటు చేసిన సమన్వయ సమావేశంలో కమిషనర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ డి ఆర్ ఎఫ్ అధికారులు ప్రతి నెల కచ్చితంగా పీరియాడికల్ తనిఖీలు చేపట్టాలని, నగరంలోని కమర్షియల్, రెసిడెన్షియల్ వాసులు ఫైర్ సేఫ్టీ నిబంధనలను పాటించి రక్షణ పరికరాలు ఏర్పాటు చేసుకునేలా వారికి నోటీసులు అందజేసి స్నేహ పూర్వక వాతావరణం లో అవగాహన కల్పించాలని, నగర వ్యాప్తం గా ఫుట్ పాత్ లపై వ్యాపారాలు నిర్వహించకుండా అవగాహన కల్పించాలని, నిబంధనలు ఉల్లంఘించిన నిర్మాణాలను టౌన్ ప్లానింగ్ వారి సహకారం తో తొలగించాలని, ప్రభుత్వ కార్యాలయాల పై అతికించిన వివిధ రకాల పోస్టర్ లను శానిటేషన్ సిబ్బంది సహకారం తో తొలగించాలని, భారీ వర్షాల నేపథ్యం లో సమాచారం లో జాప్యాన్ని నివారించడానికి ఇంజనీరింగ్ టౌన్ ప్లానింగ్ డి ఆర్ ఎఫ్ అధికారులకు వాకీ టాకీ లను అందజేయడం జరుగుతుందని, డి ఆర్ ఎఫ్ సిబ్బందికి అవసరమైన సామాగ్రిని వసతులను కల్పించడం జరుగుతుందని కమిషనర్ తెలిపారు. నగరం లో భవన నిర్మాణాలకు అనుసరిస్తున్న విధి విధానాలను, నిర్మాణ



క్రమం లో పాటించాల్సిన ఫైర్ సేఫ్టీ నిబంధనలను కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. అక్రమ నిర్మాణాల కూల్చివేత ల తీరు ను సిటీ ప్లానర్ ను అడిగి తెలుసుకున్నారు. డి ఆర్ ఎఫ్ కంట్రోల్ రూం ను ఐసిసిసి కేంద్రం లో ఉండేలా ఏర్పాటు చేసి ఐ సి సి సి నియం త్రణలో పని చేసేలా చూడాలని, డి ఆర్ ఎఫ్ అధికారులు ప్రతి రోజు ఐ ఎం డి ( భారత వాతావరణ శాఖ) వారు అందించే వాతావరణ సమాచారాన్ని తెలుసుకుంటూ అందుకు సన్నద్ధం గా ఉండాలని అన్నారు. ఈ సమావేశం లో అదనపు కమిషనర్ జోనా ఎస్ ఈ రాజ్ కుమార్ ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ డి ఎఫ్ ఓ శంకర్ లింగం ఎస్ ఎఫ్ ఓ రాజేశ్వర్ రావు సీనియర్ అసిస్టెంట్ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులను పరిశీలించిన

పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

పరకాల పట్టణ కేంద్రంలోని రాజుపేట లో నూతనంగా నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులను అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించి, పనులు నాణ్యతతో పాటు వేగంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. విద్యారంగ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని,ఈ పాఠశాల ద్వారా స్థానిక విద్యార్థులకు ఆధునిక సౌకర్యాలతో కూడిన విద్య అందుబాటులోకి వస్తుందని తెలిపారు. నిర్మాణ పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా,సమయానికి పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు మేమే చేస్తాం అని అన్నారు.



## అభివృద్ధిని కుంటి పడేలా చేసింది బిఆర్ఎస్ – పైడిమల్ల నర్సింగ్


నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :

పదేళ్ల కేసీఆర్ పాలనలో సింగరేణి నిధులను ఇతర ప్రాంతాలకు తరలించి సింగరేణి ప్రాంత అభివృద్ధిని కుంటి పడేలా చేసిన గులాబీ పార్టీ నేతలు నేడు సింగరేణి పరిరక్షణ పేరుతో సదస్సు ఏర్పాటు చేసి సింగరేణి గురించి మాట్లాడటం ద్వంద్వ నీతి స్పష్టం చేస్తుందని కాంగ్రెస్ పార్టీ మంచిర్యాల జిల్లా చైర్మన్ పైడిమల్ల నర్సింగ్ అన్నారు. మందమర్రి పట్టణ ప్రెస్ క్లబ్ వేదికగా శు క్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు నిర్వహించిన విలేకరుల సమావేశంలో నర్సింగ్ మాట్లాడుతూ, సింగరేణి పరిరక్షణ సదస్సు పేరుతో గులాబీ పార్టీ నాయకులు హరీష్ రావు, బాల్క సుమన్ లు కార్మికులను, సింగరేణి ప్రాంత ప్రజలను మరోసారి మోసం చేస్తున్నారని అన్నారు. సింగరేణిని, కాంగ్రెస్ పార్టీ విస్మరించిందని, సింగరేణి సంస్థలో అవినీతి జరిగిందని చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. గులాబీ పార్టీ అధికారంలోకి వచ్చిన సమయంలో సింగరేణిలో 65000 మందికి పైగా ఉన్న కార్మికుల సంఖ్య పదేళ్ల కేసీఆర్ పాలనలో ఎంతమేరకు పెరిగిందో చెప్పాలని అన్నారు. ప్రస్తుతం సింగరేణిలో ఉన్న కార్మికుల సంఖ్య ఎంత అని ప్రశ్నించారు. ఓపెన్ కాస్ట్ గనులు వద్దు భూగర్భ గనులు ముద్దు అంటూ అధికారంలోకి వచ్చిన గులాబీ పార్టీ ఇచ్చిన హామీలను విస్మరించి కార్మిక ప్రాంతాలను ఓ.సి.పి.ల పేరుతో బొందల గడ్డగా మార్చి ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక కరువు ప్రాంతాలుగా మార్చారని అన్నారు. సిరుల తల్లి సింగరేణమ్మ సంపద దోచుకొని, దోపిడీ చేసింది గులాబీ దళం అంటూ సింగరేణి డి.ఎం.ఎఫ్.టి, సి.ఎస్.ఆర్ నిధులను ఇతర ప్రాంతాలకు మళ్లించి, ఇక్కడి ప్రాంత అభివృద్ధిని కుంటి పడేలా చేసి కరువు కలుషితమైన పరిస్థితులను కల్పించడం జరిగిందని అన్నారు. ప్రశ్నించిన వారి పై దాడులు చేయడంతో పాటు అనేక అరాచకాలకు పాల్పడిన గులాబీ నేతలను ఎందుకు గెలిపించాలని ప్రశ్నించారు. రాష్ట్ర మంత్రి, స్థానిక ఎమ్మెల్యే మంత్రి వివేక్ చెన్నూరులో ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నారని కొనియాడారు. పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పార్లమెంట్ వేదికగా సింగరేణి రిటైర్మెంట్ కార్మికులకు పెన్షన్ పెంపు కొరకు నిరంతరం కృషి చేస్తున్నారని గుర్తు అన్నారు. ఎంపి గా ఉన్న సమయంలో బాల్క సుమన్ ఒక్కసారి సైతం సింగరేణి ప్రాంత సమస్యలపై పార్లమెంట్ లో గళమెత్తలేదని విమర్శించారు. బిఆర్ఎస్ శ్రేణులను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తూ,ఈ ప్రాంతంలో విధ్వంసాలకు ప్రేరేపించడంతో బాల్క సుమన్ జైలు పాలు అయ్యాడని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ వ్యక్తిగత కక్షలకు పాల్పడదని స్పష్టం చేశారు. బిఆర్ఎస్ హయాంలో సింగరేణి దోచు కోవడంతో పాటు బిఆర్ఎస్ నాయకులు ఇష్టానుసారంగా సింగరేణి ఆస్తులను కబ్జా చేశారని విమర్శించారు. సింగరేణి కార్మికులకు ఇచ్చిన అనేక హామీలను బిఆర్ఎస్ పార్టీ విమర్శించడంతో గత సింగరేణి ఎన్నికల్లో బిఆర్ఎస్ అనుబంధ సంఘం టీబీజేకేఎస్ పోటీ చేయలేదని, వారి నేతలు విజిలెన్స్ కేసుల నుండి తప్పించుకునేందుకు ఏఐటీయూసీతో జట్టు కట్టారని విమర్శించారు. గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో సింగరేణి, సింగరేణి కార్మికుల సమస్యలు పట్టించుకున్న పాపాన పోలేదని లేదని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నేరువట్ల శ్రీనివాస్, కనకం రాజు, సుద్దాల రాజ్ కుమార్, ఎండి సామ్యూల్, గడ్డం శ్రీనివాస్, పానుగంటి లక్ష్మణ్, ప్రదీప్, సునీల్, విజయ్, జైపాల్, మంథన లక్ష్మణ్, కాసీపేట సతీష్, అల్లూరి స్వామి ఇరిగిరాల శ్రావణ్, శ్రీరామ్, సంతోష్, కొమురయ్య, శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

# మాతమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న మహమ్మద్ ఇలియాస్

**ఉమ్మడి జిల్లా ప్రతినిధి నీలగిరి వార్త...**

గిదథ హరిజనవాడలో మహాదేవి (మాతమ్మ) విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొన్న కాంగ్రెస్ రాష్ట్ర యువజన నాయకుడు మహమ్మద్ ఇలియాస్..కామారెడ్డి నియోజకవర్గం భిక్కనూరు మండల కేంద్రంలోని గిదథ హరిజనవాడలో మహాదేవి (మాతమ్మ) విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం మరియు 25వ వార్షికోత్సవ కార్యక్రమం శుక్రవారం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకుడు మహమ్మద్ ఇలియాస్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మహమ్మద్ ఇలియాస్ మాట్లాడుతూ,గ్రామ దేవతల ఆరాధన మన సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీక అని అన్నారు. ఇలాంటి ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాలు గ్రామాల్లో ఐకమత్యాన్ని, సోదరభావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు.ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు నరేందర్ రెడ్డి, బల్యాల రేఖ సుదర్శన్, ఐరెనీసందీప్, రాజబాబు గౌడ్, తాటి పాముల లింబాద్రి, దయాకర్ రెడ్డి, వెంకటేష్, తుడుం ప్రదీప్, జీవన్, జ్ఞాన ప్రకాశ్ రెడ్డి, శంకర్, లింగారెడ్డి, మహిపాల్ రెడ్డి, దప్పు రవి, లక్కపతిని గంగాధర్, భరత్ టింకు, డేవిడ్, విలియం, సోహెల్ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. :::





# విగ్రహ ప్రతిష్ఠాపన, కళ్యాణ మహోత్సవం, బోనాల వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ రాష్ట్ర యువజన నాయకుడు మహమ్మద్ ఇలియాస్





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

గొట్టిముక్కులలో శ్రీ పోచమ్మ తల్లి , జనగామలో ఊరడమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన, మరియు కళ్యాణ మహోత్సవం, బోనాల వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ రాష్ట్ర యువజన నాయకుడు మహమ్మద్ ఇలియాస్.కామారెడ్డి నియోజకవర్గం దోమకొండ మండలం గొట్టిముక్కుల గ్రామంలో శ్రీ పోచమ్మ అమ్మవారి ప్రతిష్ఠాపన, బిబిపేట మండలం జనగామ గ్రామంలో నేను ఊరడమ్మ కళ్యాణ మహోత్సవం మరియు బోనాల పండుగ వేడుకలు శుక్రవారం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకుడు మహమ్మద్ ఇలియాస్ ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మహమ్మద్ ఇలియాస్ మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి, ు బోనాల పండుగ ప్రతీక అని అన్నారు. గ్రామ దేవతల ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఇలాంటి ఆధ్యాత్మిక వేడుకలు గ్రామాల్లో ఐక్యత, సామరస్యాన్ని మరింత బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఆశ బి బోయిన శ్రీనివాస్ , అనంత్ రెడ్డి, సంజీవ్ , శ్రీకాంత్, సంతోష్ రెడ్డి, నరేందర్ రెడ్డి, బల్యాల సుదర్శన్, ఐరేని సందీప్, వెంకటేష్, తుడుం ప్రదీప్, జీవన్, శంకర్, లింగారెడ్డి, లక్కపతిని గంగాధర్, భరత్ టింకు, డేవిడ్, విలియం, సోహెల్ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రెవెన్యూ కార్యాలయంలో డబ్బులుఇస్తేనే పని.

## టి ఎ వై ఎస్ జిల్లా అధ్యక్షులుక్యాదాసి ప్రభాకర్

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి జూలై 3**

తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం కార్యాలయంలో జిల్లా అధ్యక్షులుక్యాదాసి ప్రభాకర్ మాట్లాడుతూ..కరీంనగర్ రూరల్ మండల రెవెన్యూ కార్యాలయంలో ప్రజల సమస్యల పరిష్కారానికి ఒక్కో పనికి ఒక్కో రేటు నిర్ణయించి ప్రధానంగా పహాణి, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికేట్,లకు డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి.ప్రజలకు సేవ చేయాల్సిన ప్రభుత్వ కార్యాలయాలు అవినీతికి అడ్డాగా మారితే సాధారణ ప్రజలు, ముఖ్యంగా దళితులు, బడుగు బలహీన వర్గాలు తీవ్రంగా నష్టపోతారు. పేద ప్రజలు తమ హక్కుల కోసం కార్యాలయాల చుట్టూ తిరుగుతూ, చివరికి లంచాలు ఇవ్వాల్సిన పరిస్థితి రావడం అత్యంత దురదృష్టకరం.తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం కరీంనగర్ జిల్లా తరఫున జిల్లా కలెక్టర్ కి, ఉన్నతరెవెన్యూఅధికారులకు మా విజ్ఞప్తి ఏమిటంటే, పత్రికలో వచ్చిన ఆరోపణలపై వెంటనే నిష్పాక్షిక విచారణ చేపట్టి, నిజానిజాలను ప్రజలకు వెల్లడించాలి. ఆరోపణలు నిజమని తేలితే బాధ్యులపై కఠిన శాఖాపరమైన, చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.రెవెన్యూ కార్యాలయాల్లో పారదర్శకమైన సేవలు అందేలా చర్యలు తీసుకోవాలి. ప్రజలు ఎలాంటి మధ్యవర్తులు, దళారులనుఆశ్రయించకుండా తమ పనులు పూర్తయ్యే విధంగా వ్యవస్థను బలోపేతం చేయాలి. ప్రభుత్వ సేవలు ప్రజల హక్కు; అవి అమ్ముకునే వస్తువులు కావు.డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గ కలలు కన్న సమానత్వ సమాజంలో అవినీతికి స్థానంలేదు.ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడికి గౌరవప్రదమైన, పారదర్శకమైన పరిపాలన అందించడం ప్రభుత్వ బాధ్యత,కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు తప్పట్ల అంజయ్య,జిల్లా సీనియర్,ఎర్రోళ్ల ప్రశాంత్, మండల నాయకులుతప్పట్ల అంజయ్య,బాపి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఇల్లందకుంట నూతన తహసిల్దార్ కు సన్మానం..

## దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు..

**జమ్మికుంట, నీలగిరి వార్త జూలై 3..**

ఇల్లంధకుంట మండలానికి నూతన తాసిల్దార్ గా వచ్చి బాధ్యతలు స్వీకరించిన మనోజ్ కుమార్ ను శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు, మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేసి దేవస్థానం మెమెశీటో, ముత్యాల తలంబ్రాలు అందజేశారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ విద్యార్థుల సౌకర్యార్థం కుల ఆదాయ ధ్రువీకరణ పత్రాలు త్వరితగతిన అందజేయాలన్నారు. ప్రజల సమస్యల పైన సత్వరమే పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ధర్మకర్తలు గొడిశాల పరమేష్, గోలి కిరణ్, యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి గుండారపు సాయి, తదితరులు పాల్గొన్నారు..



# ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ డ్రైవ్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ శుక్రవారం తాడ్వాయి మండలం దేమికలాన్ గ్రామంలోని రైతు కాటిపల్లి రామ్మోహన్ రెడ్డి వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా తున 8 ఎకరాల్లో చేపట్టిన ఆయిల్ పామ్ మొక్కల నాటకాన్ని పరిశీలించి, రైతులతో మాట్లాడారు.ు 2,533 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేస్తున్నారని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి జిల్లాకు 1,300 ఎకరాల లక్ష్యం నిర్దేశించగా, ఇప్పటికే 1,000 ఎకరాలకు రైతులను గుర్తించినట్లు వెల్లడించారు.ఇప్పటివరకు జిల్లాలో 48 మంది రైతులకు చెందిన 180 ఎకరాల్లో కోత పూర్తై 76 మెట్రిక్ టన్నుల తాజా పండ్ల గుత్తులు ఉత్పత్తి కాగా, రైతులు మొత్తం రూ.18,07,508 ఆదాయం పొందినట్లు తెలిపారు.శుక్రవారం నిర్వహించిన ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ డ్రైవ్లో జిల్లా వ్యాప్తంగా 19 మంది రైతులు 53.83 ఎకరాల్లో ఆయిల్ పామ్ మొక్కలను నాటుతున్నట్లు కలెక్టర్ తెలిపారు.ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పలు రాయితీలు అందిస్తోందన్నారు. ప్రతి ఎకరానికి సుమారు 50 మొక్కలు అవసరమవుతాయని, రైతులు ఒక్కో మొక్కకు కేవలం రూ.20 మాత్రమే చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. అదనంగా నాలుగు సంవత్సరాల పాటు ప్రతి ఎకరానికి ఏటా రూ.4,200 చొప్పున సబ్సిడీ అందిస్తున్నట్లు చెప్పారు.డ్రిప్ ఇరిగేషన్ వ్యవస్థ ఏర్పాటుకు హిందుస్థాన్ యూనిలీవర్ లిమిటెడ్ సంస్థ రైతులకు ప్రతి ఎకరానికి రూ.5,000 ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు కలెక్టర్ వివరించారు.ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకొని మరింత మంది రైతులు ఆయిల్ పామ్ సాగును చేపట్టి అధిక ఆదాయం పొందాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి జ్యోతి, ఉద్యానవన శాఖ అధికారులు, హిందుస్థాన్ యూనిలీవర్ లిమిటెడ్ ప్రతినిధులు, సంబంధిత అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పట్టుదలతో వేములవాడకు మరో 500 ఇండ్లు మంజూరు

## 18వ వార్డులో ఘనంగా రెండో విడత ఇందిరమ్మ ఇళ్లకు భూమిపూజ చేసిన చైర్మన్ పుల్కం రాజు

## పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్న ఇందిరమ్మ రాజ్యం: మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా సమాజంలోని నిరుపేద, అణగారిన వర్గాల సొంతింటి కలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం అక్షరాలా సాకారం చేస్తోందని వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు స్పష్టం చేశారు. వేములవాడ పట్టణ పరిధిలోని 18వ వార్డులో రెండవ విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి గాను శుక్రవారం స్థానిక కౌన్సిలర్ కొండ రాజశేఖర్తో కలిసి భూమిపూజ నిర్వహించారు. రెండవ విడత ఇందిరమ్మ గృహ నిర్మాణ పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు అద్భుతంగా ప్రసంగిస్తూ.. పేదవాడి సొంతింటి కల కేవలం నినాదాలకే పరిమితం కాకుండా, క్షేత్రస్థాయిలో నిజం కావాలన్నదే ఇందిరమ్మ ప్రభుత్వ ముఖ్య సంకల్పమని కొనియాడారు. మన వేములవాడ నియోజకవర్గ అభ్యున్నతికి, పట్టణ సమగ్ర వికాసానికి రాత్రింబవళ్లు శ్రమిస్తున్న ప్రభుత్వ విప్, స్థానిక శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అకుంఠిత దీక్ష, పట్టుదల వల్లే వేములవాడ పట్టణానికి రెండో విడత కింద అదనంగా మరో 500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కి వేములవాడ నిరుపేద ప్రజల పట్ల ఉన్న అపారమైన ప్రేమ, వారి జీవన ప్రమాణాలు మెరుగుపరచాలనే తపనకు ఈ నివాస గృహాల మంజూరే సజీవ సాక్ష్యమని కొనియాడారు. గత పాలకుల వలె కాకుండా, రాజకీయాలకు అతీతంగా, ఎలాంటి సిఫార్సులు, అవినీతికి తావులేకుండా కేవలం అర్హతే ప్రామాణికంగా లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేశామని చైర్మన్ స్పష్టం చేశారు.ప్రభుత్వం అందించే ఈ ఆర్థిక సాయాన్ని సద్వినియోగం చేసుకుని అర్హులైన ప్రతి ఒక్కరూ త్వరితగతిన ఇళ్ల నిర్మాణాలను నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. పట్టణంలో ఇండ్లు లేని నిరుపేద కుటుంబం ఒక్కటి కూడా ఉండకూడదనే మహత్తర ఆశయంతో ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నాయకత్వంలో మున్సిపల్ యంత్రాంగం నిరంతరం శ్రమిస్తోందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో కూడా మరిన్ని సంక్షేమ పథకాలను ప్రజల చెంతకు చేరుస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, హౌసింగ్ ఏఈ, వివిధ విభాగాల మున్సిపల్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వార్డు ప్రముఖులు మరియు పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు, మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు





# గంభీరావుపేటలో అధునాతన రైతు మార్కెట్ నిర్మాణం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

కేసీఆర్ రైతు మార్కెట్ పేరిట నిర్మాణానికి హామీ ఇచ్చిన కేటీఆర్ రైతు మార్కెట్ నిర్మించాలని కోరుతూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ని కలిసిన గంభీరావుపేట పాలకవర్గ సభ్యులు రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ మరో కీలక హామీ ఇచ్చారు. మండల కేంద్రంలో ప్రజలకు, వ్యాపారులకు ఎంతో ఉపయోగపడేలా ఆధునాతన డైలీ కూరగాయల మార్కెట్ షెడ్‌ను నిర్మించి ఇస్తానని ఆయన ప్రకటించారు. శుక్రవారం హైదరాబాద్‌లో గంభీరావుపేట మేజర్ గ్రామపంచాయతీ ఉప సర్పంచ్‌తో పాటు వార్డు సభ్యులు, స్థానిక నాయకులు కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం సమీపంలో మోడల్ కూరగాయల మార్కెట్ షెడ్ నిర్మించాలని కోరారు. ప్రస్తుతం వ్యాపారులు, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లారు. వారి విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన కేటీఆర్, మార్కెట్‌ను 'కేసీఆర్ కూరగాయల మార్కెట్' పేరిట తన స్వంత ఖర్చులతో నిర్మిస్తానని ప్రకటించారు. ఈ మార్కెట్ నిర్మాణంతో కూరగాయల వ్యాపారులకు శాశ్వత వసతి వినియోగదారులకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. అడగగానే స్పందించి మార్కెట్ నిర్మాణానికి హామీ ఇచ్చిన కేటిఆర్ కి బీఆర్ఎస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో ఉప సర్పంచ్ లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి, వార్డు సభ్యులు గ్యార దేవరాజు, ఎగదండి స్వామి, రెడ్డి మల్ల రాజనర్సు, పిట్ట శ్రీమతి, అర్జున్, చిలుక ప్రశాంత్ పార్టీ మండల అధ్యక్షుడు పాపాగారి వెంకటస్వామి గౌడ్, ప్రధాన కార్యదర్శి గంధ్యాడపు రాజు, చేరాల నిఖిల్ గౌడ్, ఈరవేణి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కి వినతి


**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ యెల్ల పోశెట్టి హైదరాబాదులో గాంధీభవన్ నందు ప్రజా పాలనలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజలతో ముఖాముఖి కార్యక్రమంలో రోహిబిషన్ ఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక మరియు పురావస్తు శాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు గారిని కలిసి వినతి పత్రమును అందజేయడం అయినది ఈ కార్యక్రమములో తెలంగాణ ఉద్యమ కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ గాయకులు కళాతపస్వి యెల్ల పోశెట్టి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో తెలంగాణ ఉద్యమ కళాకారుల పాత్ర మరువలేనిదని మన ఆటపాటలతో తెలంగాణ ప్రాంత ప్రజలను చైతన్యపరిచి తెలంగాణ రాష్ట్ర సాధన ధ్యేయంగా కుటుంబాలను వదిలిపెట్టి ధూంధాం కార్యక్రమములో నిర్వహించడమైనదని గుర్తు చేస్తూ అర్హులైన ఉద్యమ కళాకారులను గుర్తించి సంస్కృతిక సారథిలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని వినతి పత్రం అందించడం జరిగినది అనంతరం సాంస్కృతిక శాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు గారు మీ కోరికను తొందరలోనే గౌరవ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారి దృష్టికి తీసుకువెళ్లి తొందరలోనే మీ సమస్యను పరిష్కారం చేస్తానని కాంగ్రెస్ పార్టీ కళాకారులకు ఎప్పుడు వెన్నంటు ఉంటుందని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాసరావు తెలంగాణ ఉద్యమ కళాకారుల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటోళ్ల సురేందర్ రెడ్డి టీయుఎఫ్ టీవీ ఛానల్ రాష్ట్ర చైర్మన్ వెంగళ భాస్కర్ దక్షిణ తెలంగాణ కళాకారుల విభాగం కోఆర్డినేటర్ వెన్నమల్ల వెంకటేష్ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్కే భూపాల్ హనుమకొండ జిల్లా కన్వీనర్ నాగల సుధాకర్ మొదలగు కళాకారులు పాల్గొన్నారు











# బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజు పల్లెకు చెందిన "గడ్డం మల్లేశం"(ఆర్ఎంపీ) మరణించగా వారి భౌతిక కాయానికి నివాళులర్పించిడ కోనరావుపేట మండలం మర్తనపేట మాజీ సర్పంచ్ జవ్వాజి తిరుపతి గౌడ్ శేఖర్ గౌడ్ తల్లి గారైన "జవ్వాజి సత్తవ్వ" ఇటీవల మరణించగా, వారి కుటుంబాన్ని పరామర్శించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి మాజీ సర్పంచులు వంశీ కృష్ణరావు, మ్యాకల శ్రీనివాస్ గొట్టిపర్తి రామచంద్రం, గున్నాల లక్ష్మణ్, మరియు తీగల శ్రీనివాస్,వాసాల శ్రీనివాస్ రాజేందర్ నల్ల సతీష్ రెడ్డి ఐత వెంకటేశం తదితరులు పాల్గొన్నారు





# జులై 10న రాష్ట్ర వ్యాప్త విద్యాసంస్థల బంద్ కు పిలుపునిచ్చిన వామపక్ష విద్యార్థి సంఘాల ఐక్య కార్యాచరణ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మీడియా సమావేశం నిర్వహించిన విద్యార్థి సంఘాలు, ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ 2026 జూలై 10న తెలంగాణ రాష్ట్ర వ్యాప్త విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయాలని కోరుతూ వామపక్ష విద్యార్థి సంఘాల ఐక్య కార్యాచరణ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది. జూలై 10న జరుగు విద్యాసంస్థల బంద్‌లి ను విద్యార్థులు, ప్రభుత్వ, ప్రైవేటువిద్యాసంస్థలు, ప్రజాస్వామికవాదులు, అన్ని వర్గాల ప్రజలు పాల్గొనిజయప్రదం చేయాలని కోరుతూ కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఆర్ అండ్ బి అతిథి గృహంలో వామపక్ష విద్యార్థి సంఘ నాయకుల ముఖ్య సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూడిమాండ్స్:-1) తెలంగాణ రాష్ట్రంలో 27 వేల ప్రభుత్వ పాఠశాలల మూసివేతను విరమించుకోవాలి, ప్రభుత్వ విద్య వ్యవస్థను బలోపేతం చేయాలి. 2) ప్రైవేట్ ,కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజులను నియంత్రిస్తూ సమగ్ర చట్టం రూపొందించాలి. 3) పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్, బెస్ట్ అవైలబుల్ స్కిం బకాయిలను తక్షణమే విడుదల చేయాలి. 4) విద్యా హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి. 5) ప్రభుత్వ నియమ, నిబంధనలు పాటించని ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థ ల ను మూసివేయాలి 6) విద్య రంగానికి అధిక నిధులు కేటాయించాలి. 7) మెగా డీఎస్సీ నోటిఫికేషన్ వేసి ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను శాశ్వత ప్రతిపాదికన భర్తీ చేయాలి. 8) ప్రభుత్వ విద్యా సంస్థల్లో మౌలిక వసతులు కల్పించాలి. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు రాష్ట్ర కార్యదర్శి జి.సురేష్, ఏఐఎఫ్డిఎస్ రాష్ట్ర కార్యదర్శి జబ్బార్,ఏఐఎస్ఎఫ్ కామారెడ్డి ఏరియా అ్యక్ష కార్యదర్శులు శివ, సంపత్,ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు నితిన్,ఏ ఐ ఎస్ బి జిల్లా నాయకులు నిఖిల్ గౌడ్, నాయకులు రోహిత్, పిడిఎస్యు జిల్లా నాయకులు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్ పార్టీ లో చేరిన బీఆర్ఎస్ మండల మైనార్టీ అధ్యక్షుడు షేక్ హుస్సేన్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**







తుర్కషినగర్ కు చెందిన బీఆర్ఎస్ నాయకులు 20 మంది కార్యకర్తలు ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలంలోని తుర్కషినగర్ చెందిన నాయకులు కాంగ్రెస్ లో చేరిన వారిలో బీఆర్ఎస్ నాయకులు, మండల మైనార్టీ అధ్యక్షుడు షేక్ హుస్సేన్, వేములవాడ రూరల్ మండలంలోని తుర్కషినగర్ కు చెందిన బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు సయ్యద్ మొహినొద్దీన్, షేక్ లాల్ మహ్మద్, షేక్ అక్బర్, షేక్ బడేసాబ్, సయ్యద్ హైదర్, సయ్యద్ హుస్సేన్, యాదుల్లా, షేక్ కాసీం, షేక్ మదారి, సయ్యద్ బడాతల్లు, సయ్యద్ ఇబాద్, షేక్ గోరెమియా మొత్తం 30 మంది ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు ఇచట కాంగ్రెస్ పార్టీ రూరల్ మండల అధ్యక్షుడు సోయినేని కరుణాకర్ ఆధ్వర్యంలో చేరారు ప్రభుత్వం ఇస్తున్న పథకాలకు ఆకర్షితులైమరియు మా గ్రామానికి 3 కోట్ల బడ్జెట్ తో రోడ్డు మంజూరు చేశారని ఇది ప్రజా ప్రభుత్వం అని తెలిపారు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని అందుకే కాంగ్రెస్ పార్టీ లో చేరమని తెలిపారు ఇచట మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు వట్టేముల సర్పంచ్ రంగు వెంకటేష్ సామ తిరుపతి రెడ్డి వకుళబరణం శ్రీనివాస్ కాంగ్రెస్ నాయకులు ఆదిల్ భాష ప్రవీణ్ తదితరులు ఉన్నారు

# కేంద్ర మంత్రి బండి సంజయ్ ని మర్యాదపూర్వకంగా కలిసిన తిమ్మాపూర్ బీజేపీ నేతలు.

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి జూలై 3:**

తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీ కాలనీ (మహాత్మానగర్)లోని మహిళా శిశు వికాస కేంద్రంలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ శుక్రవారం పర్యటించారు. లోగోడ సి ఎస్ ఆర్ నిధులతో మహిళలకు ఎలక్ట్రిక్ ఆటోలను అందించిన సందర్భంగా మహిళా వికాస కేంద్రం యంత్రాంగం చేసిన విజ్ఞప్తి మేరకు కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ సీఎస్ఆర్ నిధులతో కొనుగోలు చేసిన ఉచిత కుట్టు మిషన్లను శుక్రవారం రోజున మహిళ లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమం సందర్భంగా తిమ్మాపూర్ మండల బీజేపీ నాయకులు కేంద్ర మంత్రి బండి సంజయ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందించి ఘనంగా స్వాగతం పలికారు. మంత్రిని కలిసిన వారిలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర, తిమ్మాపూర్ మండల అధ్యక్షులు చింతం శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి, బూట్ల శ్రీనివాస్, మవురుపు సంపత్, కొయ్యడ శ్రీనివాస్, ఎర్రోజు లక్ష్మణాచారి, బుర్ర శ్రీనివాస్ గౌడ్, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, ఓదెలు, దురిశెట్టి రమేష్, సుగుణాకర్, భూమ్ రెడ్డి, బీజేవైఎం నాయకులు దురిశెట్టి అజయ్, ప్రేమ్ చంద్, లడ్డు తదితరులు పాల్గొన్నారు.







# చంద్రగిరిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు ఘనంగా శుభారంభం చేసిన సర్పంచ్ ముత్త సంజన మహేష్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలంలోని చంద్రగిరి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద గృహ నిర్మాణ పనులకు గ్రామ సర్పంచ్ ముత్త సంజన మహేష్ కొబ్బరికాయ కొట్టి, ముగ్గు వేసి శుభారంభం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ముత్త సంజన మహేష్ మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం పేద కుటుంబాల సొంతింటి కలను సాకారం చేసే గొప్ప సంక్షేమ కార్యక్రమమని అన్నారు. అర్హులైన లబ్ధిదారులు ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని గృహ నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించి సకాలంలో పూర్తి చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకుని ప్రతి పేద కుటుంబం సొంతింటి ఆనందాన్ని పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇర్నాల రాజు, వార్డు సభ్యులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, లబ్ధిదారులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





# కాంగ్రెస్ పార్టీ నాయకులు కోయల్ కార్ మస్తాన్ గృహప్రవేశం లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుకోయల్ కార్ మస్తాన్ వారి నూతన గృహప్రవేశంలో వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో సాయి రూప చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎద్దండి రాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.



## విద్యార్థుల అభ్యాస నైపుణ్యాలను మెరుగు పరిచేందుకు ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలి

### -పెద్దపల్లి జిల్లా విద్యాశాఖాధికారి శారద

**మంథని ప్రతినిధి, నీలగిరి వార్త , జూలై 03:**

విద్యార్థుల అభ్యాస నైపుణ్యాలను మరింత మెరుగుపరిచేందుకు ప్రతి ఉపాధ్యాయుడు ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని, ప్రతి విద్యార్థి అభ్యాస స్థాయిపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా విద్యాశాఖాధికారి శారద సూచించారు. మంథని మండలంలోని గౌతమీనగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల,మంథని ప్రభుత్వ ఉన్నత పాఠశాల లను పెద్దపల్లి జిల్లా విద్యాశాఖాధికారి శారద, అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ డా. పి. ఎం. షేక్ శుక్రవారం సందర్శించి విద్యా కార్యక్రమాల అమలును క్షుణ్ణంగా పరిశీలించారు.మొదటగా ఎం.పి.పి.ఎస్. గౌతమీనగర్ పాఠశాలలో ఫౌండేషనల్ లిట్రసి అండ్ న్యూమరసి అమలు, బోధన-అభ్యసన ప్రక్రియను పరిశీలించారు. విద్యార్థులకు స్పాట్ అసెస్‌మెంట్ నిర్వహించి వారి అభ్యాస స్థాయిని అంచనా వేశారు. అలాగే ప్రీ-ప్రైమరీ విభాగాన్ని సందర్శించి చిన్నారుల అభ్యాస వాతావరణం, కార్యకలాపాలను పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులకు ఫౌండేషనల్ లిట్రసి అండ్ న్యూమరసి లక్ష్యాల సాధనకు అవసరమైన పలు విలువైన సూచనలు, సలహాలు అందించారు.తదుపరి మంథని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, మంథనిలో లర్నింగ్ ఇంప్రూవ్మెంట్ ప్రోగ్రాం అమలు తీరును పరిశీలించారు. తరగతి గదిలో జరుగుతున్న బోధన-అభ్యసన ప్రక్రియను ప్రత్యక్షంగా వీక్షించి, విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి వారి అభ్యాస పురోగతిని తెలుసుకున్నారు. విద్యార్థులకు స్పాట్ అసెస్‌మెంట్ నిర్వహించి అభ్యాస ఫలితాలను సమీక్షించారు. అనంతరం పాఠశాల ఉపాధ్యా యులతో సమీక్షా సమావేశం నిర్వహించి విద్యా ప్రమాణాల మెరుగుదల, విద్యార్థుల అభ్యాస ఫలితాల పెంపు, ఎల్ఐపి సమర్థవంతమైన అమలు, తరగతి గది బోధనలో నాణ్యత పెంపు, నిరంతర మూల్యాంకనం వంటి అంశాలపై సమగ్రంగా చర్చించి విలువైన సూచనలు, మార్గదర్శకాలు అందించారు. ఈ కార్యక్రమంలో మంథని మండల విద్యాధికారి దాసరి లక్ష్మి , సిఆర్పి లు పాల్గొన్నారు.



## ఎస్ ఐ ఆర్ ప్రక్రియ విజయవంతానికి పార్టీ శ్రేణులంతా సమన్వయంతో పనిచేయాలి

### -టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు

**నీలగిరి వార్త , జూలై 03:**

ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ( ఎస్ ఐ ఆర్) ప్రక్రియను విజయవంతం చేయడానికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులంతా సమన్వయంతో పనిచేయాలని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు పిలుపునిచ్చారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియపై బిఎల్ఎ,సూపర్వైజర్ల అవగాహన సమావేశాన్ని మంథని పట్టణంలో శు క్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పెద్దపల్లి జిల్లా మంథని నియోజకవర్గంలోని ముత్తారం మండలం, మంథని మండలం, మంథని పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ బిఎల్ఎ సూపర్వైజర్లకు ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియపై అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో దుద్దిళ్ల శ్రీను బాబు మాట్లాడుతూ ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియలో ప్రతి బి ఎల్ ఏ సూపర్వైజర్ చురుకుగా వ్యవహరించి అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా చూడాలని సూచించారు. ఓటర్ల జాబితాలో పొరపాట్లు లేకుండా, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రతి ఇంటిని సందర్శించి అవసరమైన దరఖాస్తులు పూర్తి చేయించడంతో పాటు, నిబంధనల మేరకు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని కోరారు. అనంతరం బి ఎల్ ఏ, సూపర్వైజర్ల సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ సహేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆయిలి ప్రసాద్, విద్యుత్ నియంత్రణ మండలి సభ్యులు శశి భూషణ్ కాచే లతో పాటు పలువురు పాల్గొన్నారు



## మంథని జేఎన్టీయూ లో నాటేందుకు 50 మునగ చెట్లు అందజేత

**మంథని ప్రతినిధి, నీలగిరి వార్త , జూలై 03:**

మంథని మండలం కన్నాల గ్రామపంచాయతీ పరిధిలోని నర్సరీ నుండి మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో నాటేందుకు 50 మునగ చెట్లను అసిస్టెంట్ ప్రొఫెసర్ పింగిలి కృష్ణారెడ్డి కి గ్రామ సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్ శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ గట్టయ్య యాదవ్ మాట్లాడుతూ నర్సరీ నుండి ఎవరైనా మొక్కలు కావలసిన వాళ్లు తీసుకెళ్లి నాటుకొని కాపాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి కెసెట్టి మధుకర్, గ్రామ కాంగ్రెస్ నాయకులు చిదురాల దామోదర్ రెడ్డి, జేఎన్టీయూ సిబ్బంది రాజు, గ్రామస్తులు పాల్గొన్నారు



## ఈ నెల 10 న తహసిల్ కార్యాలయం భవనం ప్రారంభోత్సవం ...?

**నీలగిరి వార్త .**

గత 46 సంవత్సరాలుగా కమాన్ పూర్ మండల వాసులు ఎదురుచూస్తున్న తహసిల్ కార్యాలయ భవనం ఈనెల 10వ తేదీన ప్రారంభం కానున్నట్లు సమాచారం. మండల వ్యవస్థ ప్రారంభం నుండి ఇప్పటివరకు తహసిల్ కార్యాలయం లేకపోవడంతో ఇరుకు గదుల్లో కార్యాలయాన్ని నడపాల్సి వచ్చింది. ప్రారంభంలో ప్రైవేట్ వ్యక్తి ఇంట్లో తహసీల్ కార్యాలయాన్ని నడపడం జరిగింది. అనంతరం పాత పోలీస్ స్టేషన్ భవనంలో కొన్ని రోజులపాటు నడపడంతో అది పాత భవనం అవటం చేత వర్షపు నీరు చేరి ఫైళ్ళు తడిసిపోయాయి. దీంతో గత్యంతరం లేక మళ్లీ ప్రైవేట్ గృహంలోకి మార్చారు. ఈ సంవత్సరం నూతన తహసిల్ కార్యాలయ భవనానికి ముందుగా 50 లక్షల రూపాయలను రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మంజూరు చేయించారు. అవి సరిపోకపోవడంతో మళ్లీ 25 లక్షల రూపాయలు మంజూరి చేయగా కాంట్రాక్టర్ భవన పనులు పూర్తి చేయడం జరిగింది. నూతన భవనంలో నేడోరేపో నూతన ఫర్నిచర్ తీసున్నారు. అలాగే రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు ఈ నెల 10న ప్రారంభోత్సవం చేయనున్నట్లు సమాచారం.



## ఐదవ రోజుకు చేరిన సింగరేణి అధికారుల దీక్షలు.

**కమాన్ పూర్ (రామగిరి) నీలగిరి వార్త జూలై 3.**

రామగిరి మండలం సెంటినరీ కాలనీబిజీఎం ఆఫీస్ అర్జీ-3 ఑ ఏపీఏబి ఏరియాలో ఐదవ రోజుకు చేరాయి. ఇందులో దీక్షలో పాల్గొంటున్న వారు దూప్ సింగ్, ఏరియా ఇంజినీర్, ఏపీఏ పీకల వెంకట్రావు, (ఈడయం), 132 ఎస్.ఎస్ గుగ్లోత్. లచ్చు,డిప్యూటీ మేనేజర్ , ఓసిప ఆల్పుల మల్లిఖార్జున్,డిప్యూటీ సూపరింటిండెంట్ ఇంజినీర్(ఈడయం), ఓసిపి-2.పాగల్ల కోటేశ్వరరావు సీనియర్ సర్వే ఆఫీసర్, ఏపీఏ జీ. అశోక్ కుమార్, సూపరింటిండెంట్ ఇంజినీర్(మైనింగ్),ఓ.సి.ఏం-1 కోట రమేష్, డిప్యూటీ, మేనేజర్, సూపరింటిండెంట్ ఇంజినీర్ ( మైనింగ్), ఓ.సి.ఏం-1 గంజి సత్యార్థ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఓ.సి.ఏం-1 ఆడే మధు. వెల్ఫేర్ ఆఫీసర్ ఏ.ఎల్.పి బొల్లం. సురేష్,ఎగ్జిక్యూటివ్ఇంజనీర్ ఏ.ఎల్.పిపోతరాజు. మహేష్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏ.ఎల్.పి. ప్రజలు పాల్గొన్నారు.ఈ సం దర్భంగా కొలిపాక నాగేశ్వర్ రావు , జిఎం ఏపీఏ, ఆత్మారి విజయ భాస్కర్ ఏరియా ఇంజినీర్ అర్జీ 3, ఇతర ఉన్నతాధికారులు, అధికారుల నిరాహార దీక్షా శిబిరాన్ని సందర్శించి అధికారులుకు దీక్షా మాలలు వేసి ఈ రోజు దీక్షా శిబిరాన్ని ప్రారంభించారు...




## దేవాలయ నిర్మాణానికి సిమెంట్ బస్తాలు అందజేత

**కమాన్ పూం నీలగిరి వార్త జూలై 3.**

పెద్దపెల్లి జిల్లా పాలకుర్తి మండలం పరిధిలోని రాజీవ్‌తండా, భీమ్లానాయక్ తండాలలో నూతనంగా నిర్మిస్తున్న జై జగదాంబ యాడి, జై సేవాలాల్ దేవాలయాల నిర్మాణానికి యూత్ కాంగ్రెస్ నాయకుడు ఆలకుంట రాజేశం ఆర్థిక సహాయం అందించారు.ఈ సందర్భంగా అలకుంటే రాజేశం మాట్లాడుత ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులను కలిసి నిర్మాణ పనుల కోసం 51 సిమెంట్ బస్తాలను విరాళంగా అందజేశారు. వీటి విలువ సుమారు రూ.15,316గా పేర్కొన్నారు.ఈ సందర్భంగా రాజేశం మాట్లాడుతూ, భక్తి, ఆధ్యాత్మికత సమాజంలో శాంతి, సామరస్యాలను పెంపొందిస్తాయని అన్నారు. దేవాలయ నిర్మాణం వంటి పవిత్ర కార్యక్రమంలో తన వంతు సహకారం అందించడం సంతోషంగా ఉందని తెలిపారు. భవిష్యత్తులో కూడా సామాజిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తన సహకారం కొనసాగుతుందని పేర్కొన్నారు.ఆలయ కమిటీ ప్రతినిధులు, స్థానిక యువకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రాజేశం అందించిన సహాయానికి కృతజ్ఞతలు తెలుపుతూ ఆయనను అభినందించారు. ఆలయ నిర్మాణానికి ప్రజల సహకారం మరింత అవసరమని వారు ఈ సందర్భంగా కోరారు.



## మణుగూరు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పిరినకి నవీన్‌కు ఘన సన్మానం

**నీలగిరి వార్త**

మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నియమితులైన పిరినకి నవీన్‌కు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన సన్మానం నిర్వహించి శుభాకాంక్షలు తెలిపారు.స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పిరినకి నవీన్‌ను శాలువాతో సత్కరించి, స్వీట్లు తినిపిస్తూ నూతన బాధ్యతలు చేపట్టిన సందర్భంగా అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను బలోపేతం చేస్తూ, మండల ప్రజల సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేసి పార్టీని మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు.పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, ప్రజలకు మరింత చేరువయ్యే నాయకత్వాన్ని అందించాలని కోరారు. పిరినకి నవీన్ నాయకత్వంలో మణుగూరు మండలంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం కావడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండి సేవలందిస్తుందని నాయకులు విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు బల్లెం సురేష్, హరి శంకర్, వార్డ్ సభ్యులు రాజేష్, మానస, శ్వేతన్, సీనియర్ నాయకులు తుపూడి శ్రీను, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు చైతన్య నాయుడు, 14 టైర్ లారీ యూనియన్ కార్యదర్శి నాగభూషణ్, ట్రెజరర్ శాంతికుమార్, కాంగ్రెస్ నాయకులు తమ్మిశెట్టి సాంబ, సోషల్ మీడియా సభ్యులు నగేష్ నాయుడు, మహేష్, ఉప్పయ్యతో పాటు మహిళా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా స్వామివారి మాస కళ్యాణం.

**కమాన్ పూర్ నీలగిరి వార్త జూలై 2.**

కమాన్ మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ ఆది వరహాస్వామి మాస కళ్యాణం శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగింది. వేద పండితుల మంత్రోత్సవాల మధ్య కళ్యాణం జరుగా భక్తులు భారీ ఎత్తున హాజరై అక్షింతలు వేశారు. అలాగే స్వామివారి కళ్యాణానికి కమాన్ పూర్ పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా పనిచేసే చిలుముల మధునయ్య నాగరాజులు స్వామివారికి చేశారు. అనంతరం స్వామివారి వద్ద ప్రత్యేక పూజలను నిర్వహించడం జరిగింది. స్వామి వారి వద్ద చిలుముల మధునయ్య అనురాధ ఆధ్వర్యంలో భక్తుల సౌకర్యార్థం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేడుకల్లో ఆలయ చైర్మన్ ముస్త్యాల దామోదర్ తదితరులు పాల్గొన్నారు.



## పెంచికలపేటలో ప్రత్యేక ఓటర్ సవరణ.

**కమాన్ పూర్ నీలగిరి వార్త జూలై 3.**

కమాన్ పూర్ మండలం పెంచికల్పేట గ్రామంలో ప్రత్యేక ఓటర్ సవరణ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు.పెంచికల్‌పేట్ గ్రామ పంచాయతీలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్) కార్యక్రమం నిర్వహణ పెంచికల్‌పేట్ గ్రామ పంచాయతీ పరిధిలో సర్పంచ్ పల్లె మాధవి--నారాయణ ఆధ్వర్యంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్) కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శించి, ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ ఐ ఆర్) ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పించారు. అధికారులు మరియు సిబ్బంది ఇంటింటికీ వెళ్లి ఓటరు వివరాల నమోదు, సవరణ, మార్పులు, కొత్త ఓటర్ల నమోదు తదితర అంశాలను ప్రజలకు వివరించారు. ప్రతి అర్హులైన పౌరుడు తమ ఓటరు వివరాలను సరిచూసుకుని అవసరమైన సవరణలు చేసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాధవి--నారాయణ మాట్లాడుతూ, ప్రజలందరూ ఈ ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్) కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఓటరు వివరాలను సక్రమంగా నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ఈ ప్రక్రియలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

